# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 16, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు


## ధర్మానికి ప్రతిరూపం....
## సంత్ సేవాలాల్ మహరాజ్

16 పేజీలో

**జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



*మహబూబాబాద్, ప్రభాతవార్త*

సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ అంటే ధర్మానికి ప్రతి రూపమని, గిరిజనులకు దిశా నిర్ధేశం చేసిన మహోన్నత వ్యక్తి అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ కొనియాడారు. సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి సందర్భంగా గురువారం జిల్లా కలెక్టరేట్‌లో సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ

## జాతర'కు నిరంతరం బస్సులు....
# నడిపిస్తాం



'వార్త'తో ఆర్టీసీ వరంగల్ ఆర్ఎం శ్రీలత

- మేడారంలో 55 ఎకరాల్లో బస్టాండ్
- 41 ఆపరేషన్ సెంటర్ల నుంచి 6వేల బస్సులు, 15వేల మంది సిబ్బంది..
- సమస్యల నివారణకు సెంటర్ కమాండ్ సిస్టమ్
- ప్రయాణికుల కోసం పకడ్బందీ ఏర్పాట్లు

2 పేజీలో

*వరంగల్, ప్రభాతవార్త:*

మేడరం జాతర సమయంలో నిరంతరం బస్సులు నడుపుతామని ఆర్టీసీ వరంగల్ రీజియన్ రీజినల్ మేనజర్ శ్రీలత తెలిపారు. గురువారం ఆమె 'వార్త'తో ముచ్చటించారు. ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు మేడారం జాతర జరుగుతుందని.. ఈ క్రమంలో ఈ నెల 18వ తేదీ నుంచి జాతరకు నిరంతరం బస్సులు నడిపిస్తామని చెప్పారు. ఇప్పటికే ప్రతీ బుధవారం, ఆదివారం, సెలవు రోజుల్లో దాదాపు 100 బస్సులు వెళ్తున్నాయని చెప్పారు. ఈ ఏడాది దాదాపు 40 లక్షల మంది బస్సుల్లో జాతరకు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. బస్సుల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని

## మేడారం జాతరకు...
# సర్వం సిద్ధం



16 పేజీలో

- లక్షలాది మంది భక్తులకు ఏ లోటు రాకుండా సౌకర్యాలు
- అధికారులు కూడా విధుల నిర్వహణలో ఉన్నారు
- నూతన కమిటీ చైర్మన్, డైరెక్టర్‌లు అందరూ సమన్వయంతో పని చేయాలి
- ప్లాస్టిక్ రహిత జాతరగా చేయాలి : మంత్రి సీతక్క

*మేడారం, ప్రభాతవార్త :*

మహాజాతర సమీపిస్తున్నందున లక్షలాది మంది భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారని రాష్ట్ర శిశు సంక్షేమం, పంచాయతీరాజ్‌శాఖల మంత్రి సీతక్క అన్నారు. మేడారాన్ని సందర్శించి అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్షలాది మంది వస్తున్నందున పారిశుద్ధ్యం, మరుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారని అన్నారు. అంతేకాకుండా అధికారులు విధుల నిర్వహణలోనే ఉన్నారని తెలిపారు. మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీ చైర్మన్‌గా అరెం లచ్చుపటేల్‌తో పాటు డైరెక్టర్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. వీళ్ళంతా అందరితో సమన్వ యంగా పని చేయాలని సూచించారు. ఇక్కడ అన్ని శాఖల అధికారులు, జిల్లా, మండల కమిటీ నాయ కులతో సంయజనం పాటించి పని చేస్తుకో వాలన్నారు. జాతర ఇంకా 10 రోజులే ఉన్నందున అందరూ ఏర్పాట్లపై నిమగ్నం కావాలన్నారు. ఇప్పటికే భక్తుల రద్దీ బాగా పెరిగింది. భక్తులకు ఏ లోటు లేకుండా చూసు కోవడం అందరి బాధ్యత అని



జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

2 లో..

## బాలల సంరక్షణపై ప్రత్యేక..
# దృష్టి పెట్టండి

*కలెక్టరేట్(మట్టెవాడ) ప్రభాతవార్త :*

బాలల హక్కులు, సంరక్షణపై ప్రత్యేక దృష్టిపెట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. బాలల సంరక్షణ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన బాలల చట్టాల అమలు వంటి అంశాల్లో తీసుకొంటున్న చర్యలపై కలెక్టర్ గురువారం కలెక్టరేట్ చాంబర్‌లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత మూడు నెలల కాలంలో ఐదు చైల్డ్ వెల్ఫేర్ కమిటీల ద్వారా 88మంది బాలలకు రక్షణ కల్పించడం జరిగిందన్నారు. వీరికి పూర్తిస్థాయిలో సంరక్షణ అందించి ప్రయోజకులను చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ బాలల గృహాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వారికి కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించాలన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలని, ఓపెన్ షెల్టర్లలో ఆశ్రయం పొందుతున్న వీధి బాలల వివరాలను సేకరించి పూర్తిస్థాయి విచారణ జరిపి అనంతరం తల్లిదండ్రులు, సంరక్షకులకు అప్పగించాలని, ఎవరు ముందుకు రాని అనాథలను బాలల గృహాలలో పూర్తి సంరక్షణ

## ప్రభుత్వ భూములు
# పరిరక్షించుకోవాలి

- క్రీడా ప్రాంగణ అభివృద్ధికి రూ.30లక్షల నిధులు మంజూరు
- రూ.10లక్షలతో ప్రహరీ నిర్మాణ పనులను వేగవంతంచేయాలి
- ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఖాళీ ప్రదేశాన్ని సుందరీకరణ చేయాలి

ఎర్రకుంట చెరువు శిఖం భూమిని చదును చూసి కార్యాలయాల నిర్మాణాలకు సిద్ధం చేయాలిఎన్‌పిసి బిల్డింగ్ నిర్మాణానికి రెండున్నర ఎకరాల భూమి గుర్తింపు

చదువు మీ భవిష్యత్తును నిర్వహిస్తుంది పది విద్యార్థులతో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

*కాటారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



16 పేజీలో

# జాతరకు నిరంతరం బస్సులు నడిపిస్తాం

జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.

**మహాలక్ష్మి పథకంతో..**

ప్రతిసారి దాదాపు 20 లక్షల మందికిపైగా ఆర్టీసీ బస్సుల్లోనే మేడారాని వస్తారని తెలిపారు. ఈ ఏడాది మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం ఉన్నందున మహిళలు మరింత ఎక్కువ సంఖ్యలో జాతరకు రావచ్చని, ఈ మేరకు బస్సుల సంఖ్య పెంచేందుకు ఏర్పాట్లు చేస్తు న్నామని తెలిపారు. అలాగే హనుమకొండ ఆర్ఎం కార్యాలయంలోని సెంటర్ కమాండ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నామని.. ట్రాకింగ్ డివైస్‌లు వీటికి అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. ఏదైన బస్సుకు సమస్య వచ్చినా అది కమాండ్ కంట్రోల్ రూంలోని మానిటర్ల ద్వారా గమనిస్తామని, ఎక్కడైనా ట్రాఫిక్ జామ్ అయినా ఈ మానిటర్ల ద్వారా తెలుసుకోవచ్చునని చెప్పారు.




**55 ఎకరాల్లో మేడారంలో బస్టాండ్..**

భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉందని.. ఇందుకు మేడారంలో 55 ఎకరాల్లో బస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గతంలో 45 ఎకరాల్లో మాత్రమే ఉండేదని.. ఇప్పుడు మరో 10 ఎకరాలు కలుపుకుని 55 ఎకరాల్లో బస్టాండ్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అలాగే 50 క్యూలైన్స్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు, ఇక్కడి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా తాగు నీరు అందించేందుకు ఆర్‌వోఆర్ ప్లాంట్లను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. అలాగే ప్రయాణికుల కోసం 80పైగా బస్టాండ్ ప్రాంగణంలో మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.




**ఆరు వేల బస్సులు..**

మేడారం సమ్మక్క- సారలమ్మ జాతరకు ఈ సారి రాష్ట్ర వ్యాప్తంగా ఆరు వేల బస్సులను నడుపుతున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 41 ఆపరేషన్ పాయింట్ల నుంచి ఆరు వేల బస్సులను నడుపనున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని 17 పాయింట్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. పట్టణంలో వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్ల వద్ద, హనుమకొండ హయగ్రీవచారి గ్రౌండ్‌లో పాయింట్లు ఏర్పాటు చేశామని చెప్పారు. అలాగే జనగామలోని క్రిస్టన్ పాఠశాల గ్రౌండ్, స్టేషన్‌ఘన్‌పూర్, మహబూబాబాద్, తొర్రూరు, నర్సంపేట, కొత్తగూడ, వర్దన్నపేట, పరకాల, చిట్యాల, భూపాలపల్లి, కాళేశ్వరం, కటారం తదితర 17 పాయింట్ల నుంచి 2,500 బస్సులలో ప్రయాణికులు జాతరకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

**25కి.మీలకు ఒక స్క్వాడ్..**

జాతర మార్గంలో బస్సుల రాకపోకలను ఎప్పటికప్పుడు గమనించేందుకు ప్రతీ 20 కిలోమీటర్లకు ఒక స్క్వాడ్ బృందం ఉంటుందన్నారు. వీరు 15 జీపులు, ఆరు మోటార్ సైకిల్‌పై నిరంతరం తిరుగుతూ బస్సుల రాక పోకలను గమనిస్తూ ఉంటారని చెప్పారు. అలాగే నాలుగు చోట్ల మెకానికల్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో ఆరుగురు మెకానిక్‌లు, ఇద్దరు ఎలక్ట్రీషియన్లు ఉంటారని, వీరు ఎక్కడ బస్సులు నిలిచినా తక్షణమే అక్కడకు వెళ్లి వాటిని బాగు చేస్తారని చెప్పారు. అలాగే జాతరలో బస్సుల నిర్వహణకు 15వేల మందిని నియమిస్తున్నామని తెలిపారు. డిపో మేనేజర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, సెక్యూరిటీ సిబ్బంది తదితర సిబ్బంది ఉంటారన్నారు. బస్సుల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# రుణాలు మంజూరుచేసి ప్రజల ఆర్థికాభివృద్ధిలో పాలుపంచుకోవాలి

**- జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ పి.ప్రావీణ్య**

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) :*

సకాలంలో రుణాలు మంజూరు చేసి జిల్లా ప్రజల ఆర్థికాభివృద్ధిలో పాలుపంచుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య బ్యాంకర్లకు సూచించారు. గురువారం జిల్లా సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈసందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్‌రాజ్ మాట్లాడుతూ జిల్లాలో 2003-24 ఆర్థిక సంవత్సరానికి ప్రాధాన్యత అప్రాధాన్యత రంగాలలో 2769.80కోట్ల రూపాయల రుణాలు మంజూరు లక్ష్యంగా కాగా ఇప్పటివరకు 4,973కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. క్రాఫ్‌లోన్స్ 1,0162, వ్యవసాయరంగానికి 2,358, పరిశ్రమలకు 928కోట్లు, ప్రాధాన్యత రంగాలకు 3381కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ బ్యాంకర్లు లక్ష్యాలను పూర్తి చేయాలని, జిల్లాలోని బ్యాంకులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. బ్యాంకు రుణాలు మరింతగా ప్రజలకు చేరేవిధంగా చర్యలు చేపట్టాలని బ్యాంకర్లకు సూచించారు. జీవనభృతి కల్పించే ప్రాధాన్యత రంగాలలో ముఖ్యంగా పంట రుణాలు, స్వయం ఉపాధిరుణాలు, మహిళా స్వయం సహాయక సంఘాల రుణాలు అందించాలని అన్నారు. అదేవిధంగా ప్రాధాన్యతరంగ రుణాలను మంజూరు చేయాలని అన్నారు. పరిశ్రమలు వెటర్నరీ ఎస్ఎస్జీ వాటితోపాటు ముద్రా, స్టార్టప్, టిఫ్రైడ్ పీఎంఈజీపీ తదితర పథకాల రుణాలను అందించాలని, వాటితోపాటు జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు ఆర్థిక ప్రోత్సాహన్ని మరింతగా పెంచాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు రుణాలు



అందించాలన్నారు. ఈసందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సకాలంలో బ్యాంకు సేవలు అందించి ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, బ్యాంకుల ద్వారా ఇచ్చే ఇన్సూరెన్స్, పెన్షన్ పథకాల వివరాలను ప్రతి బ్యాంకు ముందు ప్రదర్శించి వాటి ద్వారా ప్రజలకు లబ్ది చేకూర్చేలా చూడాలని, పశుసంవర్ధక శాఖ జిల్లాలో పాల ఉత్పత్తి పెంచి రైతులకు ఆదాయం సమకూర్చడంతోపాటు జిల్లా ప్రజలకు ఆరోగ్యవంతమైన పాలు లభించేలా చూడాలన్నారు. అలాగే ఆర్‌బీఐ, యూపీఐ, ఎస్‌బీఐ ఆధ్వర్యంలో ఆయా కార్యక్రమాల్లో అధికారులు, బ్యాంకర్లు పాల్గొని బ్యాంకుల సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈసందర్భంగా 2024-25ఆర్థిక సంవత్సరానికి గాను 4,891కోట్ల కార్యాచరణ ప్రణాళికను జిల్లా కలెక్టర్, నర్సంపేట ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో లీడ్‌బ్యాంక్ మేనేజర్ రాజ్, డీఆర్‌డీఏ పీడీ కౌసల్యదేవి, ఎస్సీకార్పోరేషన్ ఈడీ సురేష్, యూనియన్ బ్యాంక్ ఆర్ఎం సత్యం, ఆర్‌బీఐ బ్యాంక్ అలీబాబా, నాబార్డు జీఎం రవి, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ దుర్గాప్రసాద్, ఏపీజీవీబీ ఆర్.శ్రీధర్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నరసింహమూర్తి, పశుసంవర్ధకశాఖ జెడి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

*దుగ్గొండి, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త)*

మండల కేంద్రానికి చెందిన కొలిపాక రేణుక-రవి దంపతుల కుమారుడు మనీష్-మాధురి వివాహానికి గురువారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి అక్షింతలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, తోకల నర్సింహారెడ్డి, కామిశెట్టి ప్రశాంత్, ముత్యాల స్వామి, గుండెకారి రవికుమార్, తొగరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త)*

మండలంలో వారం రోజుల పాటు కొనసాగిన ప్రత్యేక పారిశుద్ధ్య నివారణ కార్యక్రమం గురువారంతో ముగిసినట్లు ఎంపిఓ శ్రీధర్‌రాజు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 7 నుంచి ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. ముగింపున అన్నిగ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. ఖాదర్‌పేట గ్రామంలో సమర్థంగా పనిచేసిన పారిశుద్ధ్య కార్మికురాలు పి.ఎల్లమ్మను ఉత్తమ కార్మికురాలుగా గుర్తించి సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి వీరన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆయా గ్రామాల్లో కూడా పలువురిని సన్మానించడం జరిగిందన్నారు.

## బాలల సంరక్షణపై ప్రత్యేక దృష్టిపెట్టండి

**మొదటి పేజీ తరువాయి :**

తీసుకునేలా చర్యలు తీసుకో వాలన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న చైల్డ్‌కేర్ ఇన్స్‌ట్యుషన్ కార్యకలాపాల వివరాలు ప్రతి 15రోజులకు ఒకసారి నివేదికలు పంపించాలని, చైల్డ్‌కేర్ ప్రొటెక్షన్ కమిటీని ఆదేశించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్‌వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.శారద, కమిటీ సభ్యులు బి.రామలీల, డా.ఎ.మధు, సంపత్ సుజాత, షాహిదాబేగం, జిల్లా చైల్డ్ ఆఫీసర్ డి.రాజు, లీగల్ ఆఫీసర్‌సురేష్‌కుమార్, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలన

*నల్లబెల్లి, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త)*



మండలంలోని నందిగామ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా బాలికల గురుకుల విద్యాలయంలో పదో తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలన కార్యక్రమాన్ని ప్రభుత్వ ఉపాధ్యాయ బృందం గురువారం చేపట్టారు. విద్యార్థుల హాజరుపట్టికతో పాటు విద్యార్థుల వారి వారి ప్రతిభను పాఠశాల ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. గెస్ట్ ప్రధాన ఉపాధ్యాయుడు లక్క రాజు, సుధాకర్ వుప్పు, సదాశివరావు ఆధ్వర్యంలో ఈ బృందం పరిశీలన చేశారు. ఈ అంతర్గత మార్కుల పరిశీలన మరో రెండు రోజులు కొనసాగుతుందని ఆయా ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతుందన్నారు. వీరి వెంట జ్యోతి, నటరాజ్, యాకూబ్ రెడ్డి, రాజారెడ్డి, మోహన్‌లాల్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వెంకటాపురం గ్రామపంచాయతీ రికార్డుల ఆకస్మిక తనిఖీ

*దుగ్గొండి, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త)*



మండలంలోని వెంకటాపురం గ్రామపంచాయతీ రికార్డులను ఎంపిడివో లెక్కల అరుంధతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ రికార్డులను పూర్తి స్థాయిలో రాయాలన్నారు. సిబ్బంది జీతాల రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం పల్లె ప్రకృతి వనం, స్మశానవాటిక డంపింగ్‌యార్డు, వననర్సరీలను పరిశీలించారు. రాత్రోయే వర్షాకాలంలో ప్రతి రైతుకు మొక్కలను అందేవిధంగా చేయాలన్నారు. వననర్సరీలను వనసేవకులు, మొక్కలను, చావకుండా చూసుకోవాలన్నారు. ఎన్ని మొక్కలను పెంచుతున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. తడిచెత్త, పొడిచెత్త ఎక్కడ పడితే అక్కడ వేయవద్దన్నారు. ఇంటిముందుకు ట్రాక్టర్ వస్తుంది అందులో వేయాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ఎంపికైన విద్యార్థికి సన్మానం

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త)*



జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ టీఎస్ కాస్ట్ వారి ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా సైన్స్ సెంటర్లో వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో మండల కేంద్రంలో సిద్దార్థ హైస్కూల్లో చదువుతున్న మర్రి దరణి ప్రియ కవిత్వంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగిందని సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి, సిద్దార్థ ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్‌రెడ్డిలు తెలిపారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విద్యార్థిని దరణి పేరుతో పాటు ఇన్చార్జు పాల్గొన్న నాంపల్లి అక్షయ ముద్దునూరి మానసలకు ప్రశంసాపత్రాలతో పాటు షీల్డ్ అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ దామోదర్, రమేష్, జక్కుల జగదీశ్వర్, మేడి రమేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉరేసుకొని విద్యార్థి బలవన్మరణం

కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

ఉరివేసుకుని విద్యార్థి బలవన్మరణం చెందడంతో వరంగల్ నగరంలో విషాదం నెలకొంది. కాశిబుగ్గ రాములవారి వీధిలో నివాసం ఉంటున్న మడిపల్లి లక్ష్మి- నాగరాజు దంపతుల కుమారుడు సాత్విక్ (13) గురువారం ఉదయం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఘటనను గమనించిన కుటుంబ సభ్యులు, బంధువులు హుటాహుటిన సాత్విక్‌ను వరంగల్ ఎంజీఎంకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం పోస్టుమార్టంకోసం మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించారు. కాగా, విద్యార్థి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మడిపల్లి లక్ష్మి-నాగరాజు దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. వీరిలో సాత్విక్ అందరికంటే చిన్నవాడని, కాశీబుగ్గ గుడి సమీపంలోని నరేంద్ర నగర్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడని, ప్రతీరోజు ఉదయం సాయంత్రం కాశీబుగ్గ, ఓసీటీ ప్రాంతాల్లో పలు దుకాణాల్లో పూలు అమ్ముతూ కుటుంబానికి ఆర్థికంగా చేదోడువాదోడుగా ఉండేవాడని స్థానికులు చెబుతున్నారు. చిన్నప్పటి నుంచి సాత్విక్ చాలా చురుకుగా ఉండేవాడని, సాత్విక్ మృతిపట్ల కాలనీవాసులు జీర్ణించుకోలేకపోతున్నట్లు తెలిపారు.




# కూతురు కళ్ళముందు ఇసుక ట్రాక్టర్ ఢీ, తండ్రి మృతి

## -తండ్రి వద్దే సొమ్మ సిల్లిన కూతుళ్ళు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల పరిధిలోని దండేపల్లి గ్రామ శివారులో ఇసుక ట్రాక్టర్ అదుపు తప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం వర్ధేల్లి పురుషోత్తంరావ(48) అనే రైతు తన కూతురును హన్మకొండలోని ఓ ప్రైవేట్ కలాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న క్రమములో కాలేజీ వద్ద దింపడానికి వెళుతున్న క్రమములో బైక్ మీద తండ్రి పురుషోత్తం రావుతో కూతురు వెళుతున్న సమయంలో ఉప్పల్ నుండి ఇసుక లోడ్‌తో అతి వేగంగా వస్తున్న ట్రాక్టర్ బైక్‌ను ఢీ కొనడంతో పురుషోత్తం రావు అక్కడికక్కడే మృతి చెందగా, విషయం తెలుసుకున్న భార్య పిల్లలు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు సంఘటన స్థలానికి చేరుకొని శోక సాంరదంలో మునిగారు. మృతునికి భార్య, ఇద్దరు ఆడ



పిల్లలు ఉన్నారు. పోలీస్ స్టేషన్‌లో భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించే పంచనామా నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు.

# దాడి కేసులో ముగ్గురికి జైలు శిక్ష

## ఎస్సై క్రాంతి కిరణ్

నెల్లికుదురు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



మండలంలోని బంజర గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులపై దాడి కేసులో తొర్రూరు జూనియర్ సివిల్‌జడ్జు మట్ట సరిత ఏడాది జైలు శిక్షతోపాటు జరిమాన విధించినట్లు స్థారిక ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు. గురువారం ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.....2015 సంవత్సరంలో బంజర గ్రామంలో తుమ్మచెట్లు నరికిన విషయంలో అప్పటి తహశీల్దార్‌కు అప్పటి సర్పంచ్ నీలకూర్తి వెంకట్‌రెడ్డి ఫిర్యాదు చేసి వస్తుండగా అదే గ్రామానికి చెందిన ముగ్గురు వక్తులు గుండెపాక సోమనర్సయ్య,గుండెపాక యాదయ్య,గుండెపాక ప్రభాకర్‌లు నానా బూతులు తిట్టి గాయపర్చిన కేసులో నెల్లికుదురు పోలీస్ స్టేషన్లో నీలకూర్తి వెంకట్‌రెడ్డి 2015లో ఫిర్యాదు చేశారు.అప్పటి ఎస్సై ఉపేందర్‌రావు కోర్టులో చార్జ్‌షీటు దాఖలు చేశారు,కోర్టులో సాక్షాదారాలు ప్రవేశపెట్టిగా పబ్లిక్ ప్రాసుక్యూటర్ డి గణేష్‌ఆనంద్ వాధించారు.కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు న్యాయం స్థానం సివిల్ జడ్జు సరిత సదరు వ్యక్తులు గుండెపాక సోమనర్సయ్య,గుండెపాక యాదయ్య,గుండెపాక ప్రభాకర్‌లకు ఏడాది జైలుశిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.1వేయి చొప్పున జరిమాన విధించినట్లు తెలిపారు.కాగ ఈ కేసు విషయంలో కోర్టు పోలీస్ రాంబాబు,తొర్రూరు డిఎస్పీ వెంకటేశ్వరబాబు,సిఐ సంజీవ,నెల్లికుదురు ఎస్సై క్రాంతి కుమార్‌ను జడ్జు అభినందిచారు.

# రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

## -వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా

ప్రభాతవార్త- సుబేదారి:

రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు స్వచ్చందంగా భాగస్వాములు కావాలని వరంగల్ పోలీస్ కమీషనర్ సూచించారు. గత నెల 15వ తేది మొదలుకొని బుదవారం వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతంగా పూర్తి చేసినట్లుగా వరంగల్ పోలీస్ కమీషనర్ తెలియజేశారు. ఈ మాసోత్సవాలను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమీషనర్ పరిధిలో ట్రాఫిక్ విభాగంతో పాటు లా అండ్ ఆర్డర్ పోలీసులు పలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. వరంగల్ కమీషనరేట్ పోలీసులు, వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల్లో విద్యార్థులు, ఆటో డ్రైవర్లు సాదారణ పౌరులు, చిరు వ్యాపారులు, ట్రాక్టర్ డ్రైవర్లు, ఆర్టీసి సిబ్బంది ఉద్యోగస్తులకు స్వచ్ఛంద సంస్థలు చెంఇన వ్యక్తులకు రోడ్డు ప్రమాదాల నివారణకు తస ఎకోవాల్సి న చర్యలతో పాటు పాట ించాల్సి న నియమ నిబం ధనలపై అవగాహన కల్పి ంచేందుకు అవగాహన సదస్సులు, ర్యాలీలను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకై ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు అవకాశాలు ఉన్న ప్రాంతాల ముందస్తు సూచికలు, నో ఎంట్రీ సూచిక బోర్డుల ఏర్పాటు,



యూటర్న్ బ్లింకింగ్ లైట్ల ఏర్పాటు, రోడ్డు మరమ్మత్తులు, డ్రైవర్ల ఏర్పాటు, భారీ వాహనాలకు వెనుక భాగంలో రేడియం స్టిక్కర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మసోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన ట్రాఫిక్, లాఅండ్ ఆర్డర్ పోలీస్ అధికారులు, సిబ్బందికి పోలీస్ కమీషనర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# అట్టహాసంగా అభినవ భాస్కర్ జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త- సుబేదారి:



బిజెపిలో చేరిన యువ నాయకుడు 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ జన్మదిన వేడుకల్లో నిజామాబాద్ ఎంపి అరవింద్ పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిని అందించి శుభాకాంక్షలు తెలిపారు. నరేంద్రమోడి నాయకత్వాన్ని బలపరుస్తూ ఇటీవల బిజెపిలో చేరిన సర్గీయ మాజీ మంత్రి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత దాస్యం వినయ్‌భాస్కర్ తనయుడు యువనేత కార్పొరేటర్ డా.దాస్యం అభినవ్ భాస్కర్ జన్మదిన సందర్భంగా తన అభిమానులు, బిజెపి యువత తొలిసారి .ఓరుగల్లు నగరంలో బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు బిజెపి ప్రముఖులైన ధర్మపురి అర్వింద్ బిజెపి జిల్లా, రాష్ట్ర ప్రముఖులు, కార్పొరేటర్లు, యువత అభినవ్ యువ అభిమానులు, 500 ద్విచక్ర వాహనాలు, 100 కార్లతో మడికొండలోని ఈ నాడు కార్యాలయం నుండి కాజీపేట, ఆదాలత్, హనుమకొండ చౌరస్తా, ములుగు రోడ్డు, మున్సిపాలిటి, హంటర్‌రోడ్డు మీదుగా కోడం ఫంక్షన్‌హాల్ వరకు భారీ ర్యాలీని నిర్వహించి ఫంక్షన్ హాల్లో ఘనంగా అభినవ్ భాస్కర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు సీనియర్ నాయకులు మార్తినేని ధర్మరావు, మాజీ మేయర్ రాజేశ్వర్‌రావు, గుండేటి విజయరామారావు, ఎర్రపెల్లి ప్రదీప్‌రావు, సపెసరు విజయ్‌చందర్‌రెడ్డి, డా.కాళిప్రసాద్, కార్పొరేటర్లు చాడ స్వాతి శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్, రావుల కోమల కిషన్, జలగం అనిత రంజిత్, బైరి శ్రావణ్, బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల కిరణ్, సిద్దం నరేష్, యువత బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మూడోసారి ప్రధానిగా మోడి కావడం ఖాయం

ప్రభాతవార్త- బాలసముద్రం:

మూడో సారి ముచ్చటగా భారతదేశానికి నరేంద్రమోడి ప్రధానిగా గెలవడం ఖాయమని నిజామాబాద్ ఎంపి అరవింద్ అన్నారు. గురువారం

హంటర్ రోడ్డులోని కోడెం గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సేవాలాల్ జయంతి వేడుకలకు హాజరైన నిజాబాద్ ఎంపి అరవింద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డకు బీటలపరాయి. కాంగ్రెస్ ప్రభుత్వం మరమ్మత్తులు మరిచి రాజకీయం చేస్తుంది. బ్రిటీష్ వాళ్ల కట్టిన ప్రాజెక్టులు చెక్కుచెదరలే. కానీ కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతిందన్నారు. తెలంగాణ వచ్చిన వరంగల్‌కి ఎయిర్‌పోర్టు రాలేదు. వరంగల్ నగరంలో బలమైన నాయకత్వం ఉంది. బాజాపాను బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలని తెలంగాణతో బాజాపాకు ఎదురు లేదన్నారు. దేశవ్యాప్తంగా మోదికి ఆదరణ పెరుగుతుందన్నారు. ప్రధాని మోడిని మూడో సారి ప్రధాని అవ్వడం ఖయామన్నారు. వరంగల్ నగరంలో



ముస్లిం రాజులు, అనేక ఆలయాలను ధ్వంసం చేసిన అబూదాబిలో మందిరం నిర్మించిన ఘనత మోదికి దక్కుతుందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మెజార్టీ సీట్లు గెలుస్తామన్నారు. మోది ఆదరణ చూడలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక దేశం కోరుకుంటున్నారు.

# బాలిక అదృశ్యంపై కేసు నమోదు

గార్ల, ఫిబ్రవరి15 ప్రభాతవార్త:

ఓబాలిక అదృశ్యమైన సంఘటన గురువారం మండలంలో జరిగింది. ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పెద్దకిష్టాపురం పంచాయితీ చంద్రగిరి గ్రామానికి చెందిన 17సంవత్సరాల వయస్సు గల బాలిక గంగావత్ లక్ష్మి త్రివేణి 10వ తరగతి చదువుతుంది. బుధవారం రాత్రి బాలిక తల్లిదండ్రులు ఇంటిముందు పడుకొని మరుసటి రోజు ఉదయాన్నే నిద్రలేచి చూసేసరికే కూతురు కనిపించకపోతే చుట్టుప్రక్కల, బంధువులను ఆరాతీయగా ఎటువంటి ఆచూకి లభించలేదని, బాలిక తెలుపు రంగులో నాలుగున్నర అడుగుల ఎత్తు, అదృశ్యసమయంలో నీలిరంగు దుస్తులు ధరించి ఉందని బాలిక తండ్రి మల్సూర్ ఫిర్యాదులో పెర్కొంటు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఉద్దేశపూర్వకంగానే జన్వాడ దళితులపై దాడి

**-కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు**

**ఇసునం మహేందర్**

*కాటారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

రంగారెడ్డి జిల్లా చేవేళ్ల నియోజకవర్గం జన్వా గ్రామంలో దళితులపై జరిగిన దాడి హేయమైన చర్య అని కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఉద్ధేశపూర్వకంగానే బిజేపి, ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్ సందర్భం కోసం ఎదూరు చూసి రోడ్డు విస్తరణలో భాగంగా సర్పంచ్ భూమి రోడ్డులో పోకుండా కాపడుకోవడం కోసం దళితవాడలో ఉన్న చర్చి ప్రహరీ గోడను తొలగించి రోడ్డు నిర్మించాలని పూనుకున్నారని ఆరోపించారు. వ్యతిరేఖించిన



దళితలుపై రాడ్లతో, కర్రలతో మహిళలు, వృద్ధులు, వికలాంగులు, చిన్నపిల్లలు అని చూడకుండా విచక్షణ రహితంగా కొట్టి గాయపరిచి మణిపూర్లో జరిగిన ఘటనలను గుర్తు చేస్తూ దళితుల పైన మైనార్టీల పైన వారికి ఉన్న అక్కసును వెళ్లగక్కారని అన్నారు. దళితులు స్వేచ్ఛగా, ఆర్థికంగా ఎదగడం, రాజకీయంగా ముందుకు పోవడం సమాజంలో ఆత్మగౌరవం కలిగి జీవించడం జీర్ణించుకోలేని బిజేపి దళితులను అణిచివేయాలని బానిసలుగా చేసుకోవాలని సమానత్వాన్ని దెబ్బతీయాలని భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా లౌకికవాదాన్ని సమాధి చేసి మనువాద రాజ్యాన్ని స్థాపించేందుకు సూచనగా దాడులకు పాల్పడతున్నారని, ఇటువంటి దాడులను ఆపకపోతే అదే భారత రాఆజ్యంగాన్ని ఉపయోగించుకొని విజ్ఞాన, సైద్ధాంతిక పోరాటాలతో మనువాదుల పునాదులను కూల్చివేస్తామని హెచ్చరించారు. దాడులకు పాల్పడిన మతోన్మాదుల పైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకొని లౌకిక ప్రజాస్వామ్య భారత రాజ్యంగ విలువలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. వారితో పాటు కేవిపిఎస్ మండల నాయకులు కొలుగూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.




## బాధ్యతలు స్వీకరించిన నూతన ఎంపిడిఓ

**-మండల అభివృద్ధి లక్ష్యం..శ్యాంసుందర్**

*మల్హర్రావు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



మల్హర్రావు మండల ఎంపిడిఓగా కొల్లోజు శ్యాంసుందర్ గురువారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా నూతన ఎంపిడిఓకు ఎంపిపి చింతలపల్లి మలహల్రావు, సూపరిండెంట్ శ్రీరామమూర్తి, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ..అందరూ అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో మండల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఇదిఇలా ఉండగా ఇక్కడ సుదీర్ఘకాలం పని చేసిన నరసింహమూర్తి బదిలీల్లో భాగంగా మంచిర్యాల జిల్లాకు వెళ్లారు.

## డీలర్లందరూ సరియగు ఇన్పుట్స్ను రైతులకు అందించాలి

**-జిల్లా వ్యవసాయాధికారి విజయభాస్కర్**

*కాటారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*




శిక్షణ ద్వారా డీలర్లందరూ సాంకేతిక విషయాలపైన అవగాహన పెంచుకొని సరియగు ఇన్పుట్స్( విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు)ను రైతులకు అందించాలని జిల్లా వ్యవసాయాధికారి విజయాభాస్కర్ అన్నారు. గురువారం కాటారం మండలకేంద్రంలోని రైతువేదికలో ఇన్పుట్ డీలర్స్కి డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్సన్ సర్వీసెస్ ఫర్ ఇన్పుట్ డీలర్స్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి విజయభాస్కర్ డీలర్లందరికీ అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎంపిపి పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ..ప్రస్తుతం ఉన్న డీలర్లు అర్హత పెంచుకునే అవకాశం ఇట్టి శిక్షణ ద్వారా కలుగుతుందని అన్నారు. ప్రతి ఒక్క డీలర్ పూర్తి ఆసక్తితో పాల్గొని సరియగు సమయంలో రైతులకు సలహాలు సూచనలు అందిస్తూ వారియొక్క పంటల దిగుబడి వృద్ధి చెందే విధంగా పాల్పడగలరని సూచించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు దేసి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ నారాయణ, మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ, మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, మండల కో-ఆప్షన్ సభ్యుడు అజీజ్, డీలర్లు పాల్గొన్నారు.

## అటవీ జంతువులను వేటాడితే శిక్ష తప్పదు

**-మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్సై సుధాకర్ దాసరి**

**-నిమ్మగూడెంకు చెందిన ఆరుగురు వేటగాళ్ల బైండోవర్**

*మహాముత్తారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

అటవీ జంతువుల వేటకు విద్యుత్ తీగలను ఉపయోగించే నిమ్మగూడెం గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులను తహశీల్దార్ ఎదుట పోలీసులు బైండోవర్ పరిచారు. ఈసందర్భంగా ఎస్సై సుధాకర్ దాసరి మాట్లాడుతూ..అటవీ జంతువులను వేటాడుటకు, పంట పొలాల చుట్టూ రక్షణ కోసం విద్యుత్ తీగలను ఉపయోగించకూడదని హెచ్చరించారు. ఎవరైనా ఆవిధంగా వాడుతున్నట్లు తెలిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు, ఎలాంటి ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే కారకులపై రౌడీషీటు తెరువడం జరుగుతుందని, వారిపై అచ్చా నేరం మోపడం జరుగుతుందని హెచ్చరించారు.



## నాచినపల్లి సొసైటి అధ్యక్షునిపై చేసిన ఆరోపణలు నిజం కాదు

*దుగ్గొండి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



దుగ్గొండి మండలంలోని నాచినపల్లి సొసైటిపై పాలకవర్గ సభ్యులు చేసిన ఫిర్యాదు వాస్తవం కాదని జిల్లా సహకార అధికారికి ఇచ్చిన సంఘ పాలకవర్గ తీర్మాణంలో పేర్కొన్నారు. గురువారం వరంగల్ జిల్లా సహకార అధికారికి పాలకవర్గం చేసిన తీర్మాణంలో ఎలాంటి అవినీతి అక్రమాలు చోటుచేసుకోలేదని నియమ నిబంధనల ప్రకారమే అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. పాలకవర్గం అధ్యక్షునిపై చేసిన ఆరోపణలు వాస్తవం కాదు. ఎలాంటి అవినీతి అక్రమాలు నిధులు దుర్వినియోగం జరగలేదని పేర్కొన్నారు. నాచినపల్లి సొసైటిలో డిసిసి బ్యాంక్ నాబార్డు ద్వారా రెండు గోదాములు మంజూరి కావడం జరిగింది. నాచినపల్లి, తిమ్మంపేట సెంటర్లకు 500 మెట్రిక్ టన్నుల కేపాసిటి గల గోదాం నిర్మాణాలు చేయుటకు నాచినపల్లి గోదాము వైస్ చైర్మన్ నిర్మాణం చేయాలని సంఘం సమావేశంలో పాలకవర్గం తీర్మాణం చేయడం జరిగింది. డిసిసి బ్యాంక్ వారు ఒప్పుకోకపోతే పునాది తీసి పిల్లర్లు సరిచేసే విధంగా నిర్మాణం చేస్తానంటే ఒప్పుకుంటామన్నారు. అప్పుడు చైర్మన్గా చొరవ తీసుకొని పునాధి తీసి పిల్లర్లను సరిచేసి గోదాము నిర్మాణము పూర్తి చేయడం జరిగింది. పనిచేసిన తర్వాత నాకు భాగస్వామ్యం ఇవ్వాలని డబ్బులు ఇవ్వాలని రకరకాలుగా ఇబ్బందులు పెట్టే పరిస్థితి తీసుకొచ్చారని పేర్కొన్నారు. తీర్మాణంలో చైర్మన్గా సంతకం సీఈవో వారి సంతకం, వైస్ చైర్మన్ సంతకం లేకుండా ఏ బిల్లులు ఇవ్వడానికి లేదు. అన్నిటికి అప్పుడు సంతకాలు పెట్టి ఇప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. లక్ష్మీపురం గ్రామంలో సొసైటి స్థలంలో చెట్టుపెంచి పోనకల్ సొసైటి స్థలంలో చుట్టు పెన్సింగ్ వేయడ జరిగిందన్నారు. తీర్మాణం చేసి ఎంపి రికార్డు ప్రకారంగా ఆరు లక్షలు తీసుకోవడం జరిగింది. తిమ్మంపేట గోదాం నిర్మాణం దశలో ఉంది. నాచినపల్లి గోదాం నిర్మాణం చేయడం వల్ల తిమ్మంపేట గోదాం జాప్యం జరిగింది. అది వెంటనే గోదాం నిర్మాణం పూర్తి చేయాలని సంఘంలో తీర్మాణించారు. పూర్తి చేస్తామని చైర్మన్తో పాటు పాలకవర్గం సమావేశం ఏర్పాటు చేసుకొని డీసీవోకు కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదు వాస్తవం కాదని నాచినపల్లి సొసైటిలో ఎలాంటి అవినీతి అక్రమాలు నిధులు దుర్వినియోగం జరగలేదని సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మాణించి ఆమోదం చేశారు. సంఘం సమావేశంలో సుకినె రాజేశ్వర్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న డైరెక్టర్లు సంజీవరావు, గోసంగి పురుషోత్తం, తుమ్మలపల్లి సదానందం, హన్మకొండ లలిత బాబు, నరహరి భాస్కర్రెడ్డి, సురారెడ్డి, అజ్మీర సాంబయ్య, మేర్గ రాజు, మొకిడె ప్రభాకర్, సీఈవో ఓంకార్, సిబ్బంది సుధాకర్, రజిని రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపిక

*దుగ్గొండి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన బత్తుల రజిత ప్రకాష్ దంపతుల కుమార్తె బత్తుల సౌజన్య కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ నిన్న విడుదల చేసిన కానిస్టేబుల్ ఉద్యోగ ఫలితాల్లో ఏఆర్ విభాగంలో కానిస్టేబుల్గా ఉద్యోగం వచ్చిందన్నారు. ఆర్థిక ఇబ్బందులు వచ్చిన పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించాలన్నారు. ఈ ఉద్యోగం రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## మల్హర్ తహశీల్దార్గా రవి కుమార్

*మల్హర్రావు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



త్వరలో లోక్సభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా భారీగా జరిగిన తహశీల్దార్ల బదిలీలలో భాగంగా ప్రస్తుతం తహశీల్దార్గా పని చేస్తున్న పి.శ్రీనివాస్ బదిలీపై వెళ్లారు. నూతన తహశీల్దార్గా కొత్తపల్లి గోరి మండలం నుండి బదిలీపై వచ్చిన రవి కుమార్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా నాయబ్ తాసీల్దార్ శ్రీనివాస్, గిర్ధావర్ సరిత, సిబ్బంది నూతన తాసీల్దార్కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదం దురదృష్టకరం

**-బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనుబాబు**

*మల్హర్రావు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన అనిపెద్ది సాయి వినయ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం దురదృష్టకరమని, వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. సాయి వినయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శలో వారివెంట ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మండల రాహూల్, బండ విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.



# తాగునీరు వృధా చేస్తే చర్యలు తప్పవు

**- బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ రాధికా గుప్తా**

*వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*

తాగునీరు వృధాచేస్తే చర్యలు తప్పవని బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ రాధికా గుప్తా హెచ్చరించారు. గురువారం బల్దియా పరిధిలోని గోపాల్‌పూర్ క్రాస్‌రోడ్, ద్వారకసాయి కాలనీ, రేణుక ఎల్లమ్మ కాలనీ, కేయూ ఫిల్టర్ బెడ్, లార్డ్ వృద్ధాశ్రమం తదితర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి నీటిసరఫరా, సానిటేషన్ స్థితిగతులను పరిశీలించి సమర్థవంతంగా చేపట్టేందుకు తగు సూచనలు చేశారు. గోపాల్‌పూర్ క్రాస్‌రోడ్డు ప్రాంతంలో పారిశుధ్య సిబ్బంది అటెండెన్స్‌ను పరిశీలించారు. అక్కడే ఉన్న చెత్తను పరిశీలించి చెత్త ఎవరు వేశారని పండ్ల వ్యాపారిని అడిగి తెలుసుకున్నారు.



అదేవిధంగా పలు ప్రాంతాలను సందర్శించి చెత్త, డ్రైనేజీ తదితర సమస్యలపై అధికారులను ఆదేశించారు. రోడ్డుపక్కన చెత్తను గమనించి చెత్త తొలగించలేదని జవాన్‌ను అడగగా ట్రాక్టర్ చెడిపోయిందని తెలుపగా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాకతీయ ఫిల్టర్ బెడ్ యందు పర్యటించి ఫిల్టర్ బెడ్ నుంచి ఏవిధంగా నగరానికి నీటి సరఫరా జరుగుతుందని అడగగా మ్యాప్ ద్వారా ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. ఈసందర్భంగా నీటి క్లోరినేషన్ విధానాన్ని నీటి నాణ్యత నిర్ధారణ పరీక్షలను పరిశీలించారు. ఇదే ఆవరణలో ఉన్న కేంద్ర డ్రై రిసోర్స్ సెంటర్ ను పరిశీలించి నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఇదే క్రమంలో లార్డ్ వృద్ధాశ్రమంను ఆకస్మికంగా తనిఖీచేసి వృద్ధులకు అందుతున్న సేవలను వారిని అడిగి తెలుసుకుని నిర్వహణ తీరుసరిగా లేదని అందించే సేవలు నిర్వహించే రిజిష్టర్‌లు ఆశాజనకంగా లేవని అసంతృప్తి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కార్పోరేటర్ సిరంగి సునీల్‌కుమార్, సీఎంహెచ్‌వో డా.రాజేష్, ఈఈ రాజయ్య, డీఈ రవికుమార్, సానిటరి సూపర్‌వైజర్ నరేందరన, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు భీమయ్య, భాషానాయక్, ఏఈ రాగి శ్రీకాంత్, ఆర్ఐ సురేష్ పాల్గొన్నారు.




## సమాజ శ్రేయస్సును కాంక్షించిన సంత్ సేవాలాల్ మహరాజ్

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*



సమాజశ్రేయస్సును కాంక్షించిన వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్ అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ ఎస్సీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో ఆడిటోరియం పక్కన ఉన్న ప్రాంగణంలో ఎస్సీ ఎస్టీ సెల్ సంచాలకులు డాక్టర్ కర్రె సదాశివ అధ్యక్షతన నిర్వహించిన సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా నిర్వహించిన మహా బోగ్ భండార్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులు, పరిశోధకులు, బోధనేతర సిబ్బంది, బోధనా సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. గొప్ప సంస్కర్త సంత్‌సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ మాట్లాడుతూ విలువలు, నైతికత లోపించిన ప్రస్తుత సమాజానికి ఆయన బోధనల ద్వారా సరైన మార్గంలో ముందుకు పయనించవచ్చున్నారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య జి.హనుమంతు, పురోహితులు రామచందర్‌నాయక్‌తోపాటు విశ్రాంత ఆచార్యులు ఆచార్య జీ.వీరన్న, డా.బి.దీపాజ్యోతి, డా.ఎ.రాజు, ఎల్.యాదగిరితోపాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ గురుకులాలలో ప్రభుత్వ కొలువులు పొందడం హర్షణీయం

**అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖాడే**

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*

వరంగల్ జిల్లాలో సంక్షేమ గురుకులాలో ప్రభుత్వ కొలువులు పొందడం హర్షించతగిన విషయమని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖాడే పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో సీఎం చేతుల మీదుగా ట్రైబల్ వెల్ఫేర్ సోసల్ వెల్ఫేర్,బీసీ వెల్ఫేర్ సంక్షే గురుకులాలలో ఉద్యోగాలు సాధించిన 42మంది ఉద్యోగాలు నియామక పత్రాలు పొందుటకు హైదరాబాద్ ఎల్‌బీ స్టేడీయంకు వెళ్లడానికి అధికారులుఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సును అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖాడే జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, బీసీ సంక్షేమశాఖ ఆర్‌సీఓ మనోహర్‌రెడ్డి, గిరిజన సంక్షేమశాఖ సూపరింటెండెంట్ మంగ మల్లయ్య, సోషల్‌వెల్ఫేర్ సూపరింటెండెంట్ జి.సతీష్‌కుమార్ పాల్గొన్నారు.



## దూరవిద్య డిగ్రీ, పీజీ కోర్సులకు రీ అడ్మిషన్లు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*

కేయూ దూరవిద్యకేంద్రంలో 2018-19 నుంచి డిగ్రీ, పీజీ కోర్సుల్లో అడ్మిషన్లు పొంది అనివార్య కారణాల వల్ల మధ్యలో నిలిచిపోయిన అభ్యర్థులకు తిరిగి రీ అడ్మిషన్లు కల్పించి కోర్సులు పూర్తి చేసే అవకాశం కల్పిస్తున్నట్లు కేయూ దూరవిద్యకేంద్రం డైరెక్టర్ ప్రొ.వల్లూరి రామచంద్రం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేయూ దూరవిద్య కేంద్రం 2023-24ఏడాది నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తుందని, అభ్యర్థులకు డిగ్రీ రెండో, మూడవ ఏడాదికి అడ్మిషన్లు కల్పించే అవకాశం ఉండదని తెలిపారు. పీజీ కోర్సుల్లో 2024మార్చి 1కి ముందు ప్రవేశం పొందిన అభ్యర్థులు కూడా ఆయా కోర్సుల్లో రీ అడ్మిషన్లు పొందాలని కోరారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని డిగ్రీ, పీజీ కోర్సులను పూర్తి చేసుకోవాలని డైరెక్టర్ ప్రొ.వల్లూరి రామచంద్రం తెలిపారు. మరిన్ని వివరాలకు 0870-2461480 / 2461490 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## మాజీ ఎంపీ అరవింద్‌ను కలిసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు రవికుమార్

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*

బీజేపీలో చేరికలలో భాగంగా హన్మకొండకు ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ మాజీ ఎంపీ ధర్మపురి అరవింద్‌ను వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షులుగా పదవీ స్వీకరించిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు.

**- ఎంపీ అరవింద్‌ను కలిసిన ఎర్రబెల్లి ప్రదీప్‌రావు..:** వరంగల్ పర్యటనలో భాగంగా నగరానికి వచ్చిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్‌కు బీజేపీ రాష్ట్రనాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటీవ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు స్వాగతం పలికారు.

## మేడారం వెళ్లే భక్తులకు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు

**- బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ రాధికా గుప్తా**

*వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*

మేడారం వెళ్లే భక్తులకు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ రాధికా గుప్తా తెలిపారు. గురువారం హన్మకొండలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో పోలీసు, జీడబ్ల్యుఎంసీ అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారీ, ట్రైనీ ఐపీఎస్ పండరీ చేతన్‌లతో కలిసి రాధికగుప్తా పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని, ప్రధానంగా తాత్కాలిక బస్టాండ్ల వద్ద తగినంత లైటింగ్‌తోపాటు సీసీకెమెరాల ఏర్పాటు ఉండాలని, మహానగర పరిధిలోని రోడ్లపై గుంతలు లేకుండా వెంటనే మరమ్మతులు చేయాలని, డ్రైన్స్‌లకు కవర్ చేయాలని, పారిశుధ్య నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణకు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ పండరీచేతన్, ఆర్డీవో రమేష్, ట్రాఫిక్ ఏసీపీ భోజరాజు, ఇన్‌స్పెక్టర్లు సుజాత, శ్రీధర్, సీతారెడ్డి, బల్దియా డీసీపీ ప్రకాష్‌రెడ్డి, ఈఈ సంజయ్‌కుమార్, ఏసీపీలు ఖలీల్, శ్రీనివాస్‌రెడ్డితోపాటు డీఈలు రవికుమార్, రవికిరణ్, ఏఈ హరికుమార్ పాల్గొన్నారు.



# రైతు దిక్సూచి ఆకాశవాణి

**-ఘనంగా కిసాన్ దివాస్ కార్యక్రమం**

**- 14మంది రైతులకు సన్మానం**

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*

ఆకాశవాణి వరంగల్ కేంద్రంలో కార్యక్రమ నిర్వణాధికారి ఇల్లందుల రవికుమార్ అధ్యక్షతన రేడియో కిసాన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అతిథులచే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానిన ప్రారంభించారు. అనంతరం కార్యక్రమ నిర్వహణాధికారి రవికుమార్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 15 తేదీని రేడియో కిసాన్ దినోత్సవం ఘనంగా జరుపుకుంటామని, భారత ప్రభుత్వం వ్యవసాయ మంత్రిత్వశాఖ సమాచార శాఖల సలహా మేరకు గత 20సంవత్సరాలుగా రేడియో



కిసాన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈసందర్భంగా నిష్ణాతులైన అభ్యుదయ ఆదర్శ రైతులకు సన్మానిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ ప్రాంతీయ పరిశోధన స్థానం సహసంచాలకులు డాక్టర్ ఆర్.ఉమారెడ్డి మాట్లాడుతూ ఆకాశవాణి నరపసారం చేసే వ్యవసాయ కార్యక్రమాల గురించి రేడియోలో వినటం వల్ల ప్రయోజనాల గురించి వివరించారు. ఈసందర్భంగా కేవలం వ్యవసాయానికి పరిమితం కాకుండా సమగ్ర సాగుపద్దతులను అవలంభించే వారిని 14మంది ఉత్తమ రైతులను ఎంపిక చేసి ఆకాశవాణి వరంగల్ కేంద్రంలో పనిచేసేటువంటి కిసాన్ వాణి వ్యాఖ్యతలు డా.పసుల ఎల్లయ్య, పింగిలి కుమార్, పంకజ్‌మోహన్, మోటె చిరంజీవి, అర్షం సదానందంలను రైతులతోపాటు శాలువా, మెమోంటో ప్రశంసాపత్రం బహుమతితో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా కృషివిజ్ఞాన కేంద్ర ప్రిన్సిపాల్ సైఇంటిస్ట్ ఎన్.రాజన్న, వ్యవసాయ శాఖ సహసంచాలకులు అవినాశ్ వర్మ, పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డా.ఎం.శ్రీనివాసరెడ్డి, వరంగల్ ఆకాశవాణి ఇంజనీర్ వి.రాంరెడ్డితోపాటు ఆకాశవాని సిబ్బంది నరేష్, కుమారస్వామి, శివశంకర్, శ్రీనివాసాచార్య, అనిల్‌ప్రసాద్, శ్రీనివాసరాజు, ఉషశ్రీ బాలరాజు, రామమూర్తి పాల్గొన్నారు.

# ఆ ఊరికి ఏమైంది

## పేరులోనే లక్ష్మీదేవుళ్లు
## నాటి మంచి పేరు ఇప్పుడేమైంది ?
## బంధాలు, బంధుత్వాలు మరిచి దాడులు
## క్రమశిక్షణ తప్పుతున్న యువతీ యువకులు
## ప్రేమ బంధాల పేరుతో గలీజు పనులు
## తల్లీ దండ్రులను ఆత్మఘోషకు గురిచేస్తున్న వైనం
## అధికారుల దృష్టిలో ఆ గ్రామం సమస్యాత్మకమైంది
## గ్రామంలో మార్పుకై వెంకటాపూర్ పోలీసుల ఫోకస్



*ములుగు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :*

ఒకప్పుడు ఆ గ్రామం అంటే ఉమ్మడి జిల్లాలోనే మంచి గ్రామంగా పేరుండేది. రాజకీయ సామాజిక చైతన్యం, విద్యారంగం, క్రీడల్లో, రాజకీయాలకతీతంగా కలిసి ఉండటంతో ఆ ఊరన్నా, ఆ గ్రామ ప్రజలన్నా మిగతా ప్రాంతాల ప్రజలకు, అధికారులకు ఎంతో గౌరవం ఉండేది. అలాంటి గ్రామంలో ప్రస్తుతం కొంత మంది చేస్తున్న చిల్లర పనుల కారణంగా గ్రామానికి చెడ్డ పేరు వస్తుంది. బంధాలు, బంధుత్వాలు మరిచి తోడ బుట్టిన వారిపైనే దాడులు చేయడం, ప్రేమ వ్యవహారాల పేరుతో చిల్లరగా వ్యవహరించి గలీజు పనులు చేయడం, తల్లిదండ్రులను ఆత్మక్షోభకు గురిచేయడం జరుగుతుంది. గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులే గ్రామంలో అల్లర్లు సృష్టించి గందరగోళ పరిస్థితిని నెలకొల్పి వారు సైతం అబాసు పాలయ్యారు. మరికొంత మంది నైతిక విలువలను ప్రక్కన పెట్టి వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కొంత మంది యువకులు మద్యానికి బానిసలై, చదువు సంధ్యలను పక్కన పెట్టి తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారు. టీవీలు, సెల్ ఫోన్‌లో, సీరియల్లో కాని వాటిని చూసి తమ భవిష్యత్తును అగమ్యగోచరంగా చేసుకుంటూ గతి తప్పుతున్నారు. రాజకీయ అల్లర్లు, భూముల గొడవలు, భూ కబ్జాలు, అమాయకులను దోపిడి చేయడం, ఫైరవీల పేరుతో పైసలు వసూలు చేయడం వంటి ఎన్నో అరాచక పనులు చేస్తుండటంతో ఒకరిపై ఒకరికి నమ్మకం పోతుంది. ప్రస్తుత సమాజంలో దాదాపు మెజార్టీ గ్రామాలలో ఇలాంటి పరిస్థితే నెలకొన్నప్పటికీ మంచిపేరున్న ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ఓ మేజర్ గ్రామపంచాయతీకి ప్రస్తుతం అరాచక శక్తుల కారణంగా ఆ కాస్త మంచి పేరు పోయి చెడుపేరు మూటగట్టుకుంది. పేరులోనే లక్ష్మీ దేవుళ్లను నింపుకున్న ఆ గ్రామంలో ములుగు నియోజకవర్గంలోనే ఒక ఎమ్మెల్యే, ఒక సమితి ప్రసిడెంట్ రాజకీయ రంగంలో ఎదిగారు. ఎంతో మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఎందరో ప్రభుత్వ ఉద్యోగులు, మండల, జిల్లా స్థాయి రాజకీయ నాయకులు, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి విప్లవ నాయకులు, బడా వ్యాపారులుగా ఎదిగిన గ్రామంలో నేడు పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది.

ఆ గ్రామంపై పోలీసుల ఫోకస్...

వెంకటాపూర్ మండలంలో సమస్యాత్మక గ్రామాలపైన పోలీసులు ఫోకస్ పెట్టారు. మండలంలో మొత్తం 23 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో కొన్ని గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. మేడారం జాతర తరువాత మొదటి దశలో కొన్ని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు పెట్టి ప్రజలు, యువతీ యువకులు పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోనున్నారు.




# తొలిపొద్దు పుస్తకావిష్కరణ

## డిఎన్ఆర్ ట్రస్టు ప్రతాప్ రెడ్డి, ఎస్టీయు ఏళ్ల మధుసూదన్ చేతుల మీదుగా ఆవిష్కరణ

*ములుగు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :*



ములుగు ఎస్టీయు మండల శాఖ మాజీ అధ్యక్షుడు గా, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడుగా సేవలందించి ప్రస్తుతం మహబూబాబాద్ లో పనిచేస్తున్న గన్నోజు ప్రసాద్ రచించిన తొలిపొద్దు కవితా సంకలన పుస్తకాన్ని జడ్పీహెచ్ఎస్ దేవగిరిపట్నం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డిఎన్ఆర్ ట్రస్ట్ ప్రతినిధులు దొడ్డ ప్రతాప్ రెడ్డి, ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్ ల చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, ఎంఈఓ సామల శ్రీనివాసులు, సెక్టోరియల్ అధికారి అర్షం రాజు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కందాల రామయ్య, ప్రధానోపాధ్యాయులు ఇనుగాల సూర్యనారాయణ, సైకం శ్రీనివాస్ రెడ్డి, బండారు జగదీశ్, దాసరి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ అభినందనీయం

## జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్
## విద్యార్థులను ప్రోత్సహించేందుకే టాలెంట్ టెస్ట్
## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి కుమార్

*ములుగు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :*

ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16, 17 న మండల స్థాయి లో విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమని జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ అన్నారు. డీఈఓ కార్యాలయంలో గురువారం టాలెంట్ టెస్ట్ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సుమారు 5 వేల మంది పాల్గొననున్నారని ఆయన తెలిపారు. టాలెంట్ టెస్ట్‌తో విద్యార్థుల్లో పోటీ తత్వం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి కుమార్ మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహించే పోటీ పరీక్ష లో ఐదుగురిని ఎంపిక చేసి జిల్లా స్థాయిలో పోటీ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పోటీ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు షీల్డ్



బహుమతులు అందజేస్తామని, జిల్లా స్థాయిలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి కన్సోలేషన్ బహుమతులు ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. విద్యార్థులు పరీక్ష ఎంట్రీ ఫీజు రూ. 30 లు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వివరాల కోసం 9704029723, 6309163295 సెల్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కావిరి బైరేష్, జిల్లా కమిటీ సభ్యులు సోడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గట్టమ్మను దర్శించుకున్న ఎలక్షన్ కమీషన్ సెక్రటరీ

## స్వాగతించిన అడిషనల్ కలెక్టర్ వేణు గోపాల్

*ములుగు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమీషన్ సెక్రటరీ అశోక్ కుమార్ ములుగు గట్టమ్మ తల్లిని గురువారం ఉదయం దర్శించుకున్నారు. ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణు గోపాల్ ఎలక్షన్ కమీషన్ సెక్రటరీకి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువా కప్పి స్వాగతించారు. అనంతరం గట్టమ్మ తల్లికి ప్రత్యేక పూజలు జరిపించారు.

# ములుగు జిల్లాకు 23 ఇన్స్‌పైర్ మనక్ అవార్డులు

## ములుగు డీఈఓ డా. ఎండీ. అబ్దుల్ హై

*ములుగు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :*



విద్యార్థుల్లో విజ్ఞానశాస్త్ర విషయాలపై ఆసక్తిని పెంపొందించి బాల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించిన ఇన్స్పైర్ మనక్ పథక అవార్డులకు 2023 24 విద్యా సంవత్సరానికి గాను ములుగు జిల్లాకు 23 అవార్డులు మంది విద్యార్థులు ఎంపికయ్యారని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి ఎండీ. అబ్దుల్ హై తెలిపారు. ఈ పథకానికి ఎంపికైన విద్యార్థులు గైడ్ టీచర్ల సూచనలు, సలహాలతో తాము ప్రతిపాదించిన నమూనాలు, ప్రాజెక్టులను జిల్లా స్థాయి పోటీల్లోనూ ఎంపికయ్యేలా తమ సృజనాత్మకతను ప్రదర్శించాల్సి న అవసరం ఉందని అన్నారు. ప్రాజెక్టుల తయారీకి రూ. 10 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని, విద్యార్థుల ఖాతాల్లోకి జమ అవుతాయని తెలిపారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులతో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోటీలను నిర్వహిస్తారని అన్నారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమంగా 60 ప్రాజెక్టులను ఎంపిక చేస్తారని తెలిపారు. ఎంపిక చేయబడిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు వివరాల కోసం జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ సెల్ నెంబర్ 9912342270 సంప్రదించాలని కోరారు.

# వెంకటాపూర్ తహసీల్దార్‌గా వీరభద్ర ప్రసాద్

*వెంకటాపూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండల తహసీల్దార్‌గా వీరభద్ర ప్రసాద్ నియామకమయ్యారు. ఈ మేరకు గురువారం ఉదయం ఆయన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో తహసీల్దార్‌గా పనిచేసిన శివకుమార్ బదిలీ అయ్యారు. కాగా పాత తహసీల్దార్‌కు వీడ్కోలు, కొత్త తహసీల్దార్‌కు స్వాగం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్



# పెద్దాపూర్ పంచాయతీ సిబ్బందికి సన్మానం

*వెంకటాపూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :*



ములుగు నియోజకవర్గంలోని వెంకటాపూర్ మండలంలో పెద్దాపూర్ గ్రామంలో పంచాయతీ సిబ్బందిని గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్, భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కవిత, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ సుకూరు, అంగన్‌వాడీ టీచర్ విజయ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు ధర్మభిక్షం

## ..గౌడ సంఘం జిల్లా నాయకులు పాలకూరి యాదయ్యగౌడ్

*మునుగోడు,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు , కమ్యూనిస్టు నాయకులు,మాజి పార్లమెంటు సభ్యులు బోమ్మగాని ధర్మభిక్షం 102వ జయంతిని మండల కేంద్రంలో గురువారం తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు పాలకూరి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే రాజకీయాలలో రాజకీయాలలో ప్రవేశించి,తోటి విద్యార్థులను చైతన్యపరిచి నిజాం నవాబు జన్మదిన వేడుకలను బహిష్కరించిన తీరు అప్పట్లో పెద్ద సంచలనం అయ్యిందన్నారు.నల్లగొండ జిల్లాలో కార్మిక సంఘాన్ని, కమ్యూనిస్టు సెల్‌ను స్థాపించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎంపిగా ఆయన చట్టపసభల్లో పీడిత ప్రజల గొంతుకు వినిపించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కల్లుగీత కుటుంబంలో జన్మించిన ఆయన కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రమించి దున్నేవాడిదే భూమి అన్నట్లుగా, గీసేవాడిదే చెట్టు అన్న నినాదంతో వారి హక్కులకోసం పోరాడిన యోధుడని,ఆయన సాగించిన కృషి ఫలితంగానే వృత్తిలో భాగంగా గాయపడిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా అమలులోకి వచ్చిందన్నారు. ప్రజా క్షేత్రంలో చట్టసభల్లోనూ పేదల పక్షాన నిలబడి, వారి



తరుపున కలబడిన ప్రజల మనిషిగా సామాన్య జీవితం గడిపిన ఆదర్శప్రాయుడు కామ్రేడ్ ధర్మభిక్షం అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు నాగరాజు, నకరికంటి యాదయ్యగౌడ్, మాదగోని నరేందర్‌గౌడ్, చాపల శ్రీను,మాదగోని రాజేష్ గౌడ్, ఈదులకంటి కౌలాష్ గౌడ్, జాజుల స్వామి గౌడ్, గోపగోని పాపయ్య గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు

## ...సిఐ జలేందర్‌రెడ్డి

*చింతపల్లి,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవని నాంపల్లి సర్కిల్ సిఐ జలేందర్‌రెడ్డి అన్నారు. చింతపల్లి ,మర్రిగూడ, నాంపల్లి, సర్కిల్ సిఐగా ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించి చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి విలేకరులతో మాట్లాడుతూ ప్రజల స్వేచ్ఛ హక్కులకు భగం కలిగిస్తే సహించేది లేదని అన్నారు. ప్రవర్తనలో మార్పు లేకుండా అల్లర్లు సృష్టిస్తే పిడియాక్ట్ నమోదు చేస్తామని అన్నారు.బైండోవర్ తరువాత ఏదైనా



నేరానికి పాల్పడితే జరిమానాతోపాటు జైలుశిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మంచి ప్రవర్తనతో మెలగాలని పేర్కొన్నారు. ఫేస్‌బుక్, వాట్సప్‌లలో వచ్చే తప్పుడు ప్రచారాలకు స్పందించవద్దని,చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోరాదని స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు. వారి వెంట చింతపల్లి ఎస్ఐ యాదయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# జవ్వాడ సంఘటపై బిఎస్పీ పోరాడుతుంది

## బిఎస్‌పి మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి ప్రభుదాస్

*చండూరు,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



బిఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ఎస్ ప్రవీణ్ కమార్ బిసి,ఎస్సీ, మైనార్టీ ప్రజల పక్షాన నిష్పక్షపాతంగా పోరాడుతుంటే అదే ప్రాంతానిఇక చెందిన మాజి ఎంపి కొండ విశ్వేర్‌రెడ్డి వ్యాఖ్య సిగ్గుపడే విదంగా ఉన్నాయని, క్రిస్టియన్, మైనార్టీ దళిత సోదరులను రాళ్లతో రాడ్లతో రక్తపాతం సృషించిన మూర్ఖులపక్షంగా మాట్లాడారని బిఎస్‌పి మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి ప్రభుదాస్ అన్నారు.గురువారం ఆయన చండూరులో విలేకరులతో మాట్లాడుతూ రక్తపాతం బిజెపివల్ల జరిగిందా, ఆర్ఎస్ఎస్ వల్ల జరిగిందా సమాజం చూస్తుందని,ఇకనైనా కాంగ్రెస్ ,బిజెపి ,బిఆర్ఎస్‌లు చోద్యం చూడకుండా వారికి న్యాయం జరిగేలా చూడాలని, సంఘవిద్రోహులపై చర్యలు తీసుకోవాలన్నారు.జవ్వాడ దళితులకు న్యాయం జరిగేవరకు ఉధ్యమిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలోపల్లేటి వినోద్‌కుమార్, బూసిపాక మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కంకణాల వెంకట్‌రెడ్డి

*చింతపల్లి,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మాసవారి వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి. చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాస భాస్కర్,మంజుల కుమార్తె వివాహానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉజ్జయిని నరేందర్‌రావు, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజి వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పూల యాదయ్య, ఉజ్జయిని నర్సింహ్మారావు,మల్లోజు గోపి, జిట్ట జగదీష్,తదితరులు పాల్గొన్నారు.

# మద్యం వేలానికి టెండర్లు వేసిన జాతర నిర్వాహకులు

## -ఖరీదుగా మారిన చిన్న మేడారం జాతర
## -అడుగడుగునా భక్తుల నిలువు దోపిడీకి టెండర్లు వేసిన నిర్వాహకులు
## -సంబంధిత శాఖల నిర్లక్ష్యం హస్తంతో కార్యకలాపాలు

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం చిన్న మేడాజరం జాతర నిర్వాహకులు అధికారుల అండదండలతో అక్రమ ధనార్జనకు, భక్తుల నిలువు దోపిడీకి టెండర్లు పూర్తి చేశారు. ఏకంగా ఎక్సైజ్ పోలీసు శాఖల అధికారుల కళ్ళు కప్పి బెల్ట్ షాపులకు టెండర్ వేశారు. అందుకోసం ఓ వ్యక్తికి రూ.45వేలకు టెండర్ ఖారరు చేసి డబ్బులు వసూలు చేశారు. టెండర్ దక్కించుకున్న సదరు వ్యక్తి జాతరలో ఎన్నైనా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసుకోవచ్చని ఎంత ధరకైనా మద్యాన్ని విక్రయించుకోవచ్చని నిర్వాహకులు అభయం ఇచ్చారు. అందుకోసం అధికార పార్టీ ప్రతినిధులతోనూ, ఎక్సైజ్ పోలీసు అధికారులతో ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని తాము అన్ని చూసుకుంటామని నిర్వాహకులు మద్యం టెండర్లు దక్కించుకున్న వ్యక్తికి అభయమిచ్చారు. మద్యం టెండర్లతోపాటు అధికారులను అడ్డం పెట్టుకొని అనేక అక్రమ టెండర్లు వేసి రూ.15 నుండి 20 లక్షల రూపాయల ఆదాయాన్ని భక్తుల నుండి వసూలు చేసేందుకు నిర్వాహకులు సిద్ధంగా ఉన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి చిన్న మేడారం జాతర నిర్వాహకులు భక్తుల ఆర్థిక దోపిడీని కొనసాగిస్తూనే ఉండగా అధికారులు మాత్రం నీమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. కోరిన కోరికలు తీర్చే పేదల దేవతలుగా ఖరీదుగా మారడం పట్ల భక్తులు అసంతృప్తికి లోనవుతున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి తమ నిజాయితీని చాటుకోవాలని కోరుతున్నారు. రాజాపేట మండలంలో చల్లూరు, లక్ష్మక్కపల్లి మేడారం జాతరలు పేదలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి ఖర్చు లేకుండా దర్శనాలు మొక్కులు కానున్న నేపథ్యంలో చిన్న మేడారం జాతర నిర్వాహణ పరిస్థితి ఈ విధంగా ఉండడం విశేషం. చిన్న మేడారం జాతరలో మద్యం విక్రయ టెండర్లపై సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులను ఫోన్ ద్వారా వివరణ కోరే ప్రయత్నం చేయగా వారు స్పందించలేదు.

# మేడారంలో కన్నుల పండుగగా శ్రీలక్ష్మినర్సింహ్మా స్వామి కళ్యాణం

*పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి15,ప్రభాతవార్త:*



మండలంలోని మేడారం గ్రామంలో శ్రీ లక్ష్మినర్సింహ్మా స్వామిగా నెలకొన్న స్వామి వారి కళా్యణ వేడుకలను గురువారం నాడు ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు, బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం తెల్లవారు జామున శ్రీ లక్ష్మినర్సింహ్మా స్వామి కళ్యాణ మహోత్సవం వేద మంత్రాల నడుమ అంగరంగ వైభవంగా ఆలయ కమిటి సభ్యులు,భక్తులు,ప్రజలు ఘనంగా నిర్వహించారు,కళ్యాణన్నికి చుట్టు ప్రక్కల భక్తులు భారీ సంఖ్యలో హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు,ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మన్ యల్గూరి చెన్నారెడ్డి,వైస్ చైర్మన్ విడియాల సత్యంలు వేడుకలలో పాల్గొన్నారు,ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇంకా మూడు రోజుల పాటు కొనసాగనున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాలలో మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్ని స్వామి వారి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించాలని వారు కోరారు.

# యువత గంజాయి మత్తు బారిన పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

## -రాజాపేట ప్రత్యేకాధికారి దినకర్

*రాజాపేట ప్రభాతవార్త:*

యువత గంజాయి మత్తు బారిన పడకుండా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని రాజాపేట ప్రత్యేక అధికారి దినకర్ కోరారు. గురువారం రాజాపేట గ్రామపంచాయతీ ఆవరణలో పారిశుద్ధ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గంజాయి సమాచారం తెలిసినవారు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందిని, అంగన్వాడీ, ఆశ, ఎంఎన్ఎం ఇతర గ్రామపంచాయతీ పరిధి లోని ఉద్యోగులను చేనేత శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. పంచాయతీ కార్యదర్శి రేకుపల్లి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కూతల నాగవేణి, దాచేపల్లి రాజు, తాజా మాజీ సర్పంచ్ తాడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, మాజీ సర్పంచి సోమసాని రాజమల్లయ్య, గౌటే లక్ష్మణ్, నమిల కేదారి, పద్దోళ్ల ప్రభాకర్, రాంగళ్ళ శ్రీనివాసులు, ఎర్రగోకుల జస్వంత్, బెడిద వీరేశం, నరిశెట్టి కరుణాకర్, రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను సన్మానించిన రఘునాధపురం ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా గ్రామాన్ని ప్రతినిత్యం శుభ్రంగా ఉంచుతున్నటు వంటి పారిశుద్ధ్య కార్మికులకు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పూర్ణచందర్‌రావు, సెక్రెటరీ పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యదేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కటకం గణేష్, కటకం ప్రశాంత్, కలకుంట్ల సంపత్, రచ్చ నరసింహులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

**-తహశీల్దారు కార్యాలయం నుండి ఎడ్లబండ్లతో భారీ ర్యాలీ**

**-పాల్గొన్న ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

*మహబూబాబాద్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త*

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను గురు వారం మహబూబాబాద్ జిల్లాలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ఆధ్వర్యంలో అనంతాద్రి గుడి పక్కన సేవాలాల్ ఆలయ స్థలంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా స్థానిక తహ



శీల్దారు కార్యాలయం నుండి ఆలయం వరకు ఎమ్మెల్యే మురళినాయక్ సతీసమేతంగా నాయ కులు, బంజారులతో కలసి భారీ ర్యాలీగా ఆలయం స్థలం వద్దకు వెళ్లారు. అనంతరం సేవాలాల్ మహారజ్‌కు ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం ఆవరణలో హార్టికల్చర్ అధికారి సూర్య నారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవా లాల్ మహా రాజ్ జయంతి వేడుకలు ప్రభుత్వ లాంచనాలతో జరుగడం సంతోష కరంగా ఉందన్నారు. ప్రభుత్వం సెలువు ప్రకటించడం హర్షనీయం అన్నారు. గత ప్రభు త్వాలు సెలవు ప్రకటించ కుండా కాల యాపన చేస్తూ బంజారులను పట్టించు కోకుండా వారి మనోభా వాలను దెబ్బ తీశా రన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బంజారుల అభివృద్ధే ద్యేయంగా పనిచే స్తుందని ఇందిరమ్మ రాజ్యంలో అందరికి మంచి రోజులు వచ్చా యన్నారు. రాష్ట్రంలో 40లక్షలకు పైగా ఉన్న గొండు బంజా రులకు అన్యాయం జరుగుతుందని వారికి న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రికి విన్నవించగా వారు వెంటనే స్పందించి ప్రభుత్వ లాంచనాలతో సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహించాలని ఆదే శించడం చాలా సంతోకరం అన్నారు. గత ఎన్నికల్లో బంజారులు అధికంగా ఉన్న నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ భారి విజయాన్ని నమోదు



చేసుకుందని అన్నారు. రాబోయే రోజుల్లో అసెంబ్లీలో తీర్మాణం చేసి నాణెంపై సంత్‌సేవాలాల్ చిత్రం వచ్చే విధంగా కృషి చేస్తానని అనడం నిజంగా అమోఘం అన్నారు. గత పది సంవత్సరాల నుండి వస్తున్నాం పోతు న్నాం అన్న విధంగా వచ్చిపోయే వారిని ఇక్కడ కనీస వసతులు కూడా ఏర్పాటు చేయ లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆలయ నిర్మాణం పూర్తిచేస్తామని అన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు వివిధ తండాల నుండి వచ్చిన లంబా డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, జెడ్పిటిసి, ఎంపిటిసిలు, సంబందిత ప్రభుత్వ అధి కారులు, జిల్లా పోలీస్ అధికారులు, సేవా లాల్ నాయకులు, బంజార సొదరులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలి

**-జిల్లా వైద్యాధికారికి వినతిపత్రం అందజేత**

*మహబూబాబాద్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త*

నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న అన్నిరకాల క్యాడర్ల ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు రుక్ముద్దిన్ ప్రభు త్వాన్ని కోరారు. శుక్రవారం సంబందిత వినతి పత్రాన్ని జిల్లా వైద్యాధికారికి అందజేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ నేడు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా హైద్రాబాద్ కోటిలో జరిగే ఒక్కరోజు సమ్మెలో అఖిలపక్ష సంఘాలకు మద్ధతుగా పాల్గొననున్నట్లు తెలిపారు. ఆఫీస్ స్టాఫ్ గత 6సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని అదే విధంగా ఫీల్డ్‌ఫోర్స్‌లో గత 23 సంవత్స రాలుగా పనిచేస్తున్న వారందరిని వెంటనే రెగ్యు లరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పనికి తగిన సమాన వేతనాన్ని అందించా లన్నారు. గత ప్రభుతం రెగ్యులరైజ్ చేస్తామని మభ్యపెట్టి కాలం వెల్లదీశారని కొత్త ప్రభుత్వం అయినా తమ బాధను అర్థంచేసుకొని రెగ్యులరైజ్



చేసి తమకు తగిన న్యాయం చేయాలని వారు కోరారు. ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి రాత్రి, పగలు అనగా విధులు నిర్వహిస్తున్నామని, కుటుం బాలకు దూరంగా ఉంటూ సక్రమంగా విధులు నిర్వహిస్తూ నిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటూ వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నా మన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని మమ్ముల్ని రెగ్యులరైజ్ చేసి మా కుటుంబాలకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మొత్తం 17రకాల డిమాండ్స్ నిర్వహించదగ్గవిగానే ఉన్నా యని పెద్దపెద్దవి ఏమి కావని వాటన్నింటిని పరిగణ లోకి తీసుకొని అమలు చేయాలని కోరారు. ఎన్‌హెచ్‌ఎం స్కీంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సుల వేతనం 29900 ఇస్తున్నారని వీరికి రూ.44,600 ఇవ్వాలన్నారు. డిపిఎంయు, డియంహెచ్‌వో ఆఫీస్‌లో డిపివో, డిడియం, డిఎయం,డివోఏయం,డిఏఒల అందరికి కూడా సమాన పనికి సమాన వేతనాన్ని ఇవ్వాలన్నారు. ఎన్‌హెచ్‌యం స్కీంలో పనిచేస్తున్న అకౌంటెంట్, డిఈవోలకు ఎల్.డి క్యాడర్ ఫిక్ చేయాలన్నారు. యుపిహెచ్‌సి సపోర్టింగ్ స్టాఫ్‌కు జివో నెంబర్ 51ప్రకారం రూ.21000 వేతనాన్ని అందజేయా లన్నారు. ఎన్‌హెచ్‌ఎం స్కీంలో పనిచేస్తున్న ఉద్యోగులను వయస్సుతో నిమిత్తం లేకుండా రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ నియామకాలలో వయసు సడలింపు చేయాలని కోరారు. ఎన్‌హె చ్‌యం స్కీంలో అతి తక్కువ జీతాలతో పనిచేస్తున్న వారందరికి రాష్ట్రప్రభుత్వం పి.ఆర్.సి ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్, డి.ఎ, హెచ్.ఆర్.ఏ చెల్లించాలని, వారందరి సర్వీసును క్రమబద్దీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వసంత, డిడిఎం శ్రీనివాస రావు, సభ్యులు సౌమిత్, నీలిమ, శ్వేత, అశోక్, శ్రీనివాస్, రవి, ఉమాకర్, శేషాద్రి తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

**సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్**

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సంత్ సత్గరు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకల సందర్భంగా గోర్ జాతి ఆణిముత్యం బానోతు వెంకన్న నేతృత్వంలో నగరంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగశాయిపేటలో ఏర్పాటు చేసిన సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా



బానోతు వెంకన్న మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గొప్ప సంఘ సంస్కర్త అని, పోరాట వీరుడు అని, లంబాడీలు తండాల్లో స్థిర నివాస ఏర్పాటుకు కృషి చేసి వ్యక్తి అని అన్నారు. అహింసా మార్గం బోధించారని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎన్నో హితబోధలు చేశారని, లంబాడీల ఆరాధ్య దైవంగా సేవాలాల్ మహారాజ్‌ని కొలుస్తారని, నేటికీ గిరిజన లంబాడాలు వారిని స్మరించుకోవడం ఆయన గొప్పతనాన్ని సూచిస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమంలో గోర్‌మతి మాళవ్ సంక్షేమ సంఘం సభ్యులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యేపెద్ది

*నల్లబెల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన మచ్చిక వసంత రవీందర్‌గౌడ్ కూతురు దివ్య అనిల్‌గౌడ్ వివాహ మహోత్సవంతో పాటు లెంకాలపల్లి గ్రామానికి చెందిన యాగండ్ల కొమురయ్య లక్ష్మి దంపతుల కూతురు లలిత ప్రశాంత్ యాదవుల వివాహ మహోత్సవ కార్యక్రమానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నూతన వదూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట ఎంపిపి ఊడుగుల సునీత, ప్రవీణ్‌గౌడ్, స్థానిక బిఆర్‌ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వదూవరులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క

*నల్లబెల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన ఫర్టిలైజర్ షాజ్ యాజమాని మచ్చిక వసంత రవీందర్ గౌడ్ దంపతుల కూతురు దివ్య-అనిల్‌గౌడ్‌ల వివాహ మహో త్సవానికి రాష్ట్ర మంత్రి సీతక్క హాజరై నూతన వదూవరులను ఆశీర్వ దించారు. వీరి వెంట స్థానికకాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ఎంపీడీవో, ఎంపీవోలకు క్షేత్రస్థాయి శిక్షణ

**-జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్**

*లింగాలఘణపురం, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :*



లింగాల ఘణపురం మండలం నెల్లుట్ల గ్రామ పంచాయతీ కార్యాయ లంలో ఎస్బీఎం లబ్ధిదారుల పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ఎంపీడీవో, ఎంపీవోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పెండింగ్ లబ్ధిదారుల వివరా లన్నింటిని వారి వారి మండలాలకు చేరవేయ డమైందన్నారు. ఈ నేపథ్యంలో 2018నుంచి నేటి వరకు స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్లు మంజూరై కట్టినటువంటి లబ్ధిదారుల బిల్లుల చెల్లింపు వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. దీనికి సంబంధించిన శిక్షణను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లా ఎస్బీఎం కోఆర్డినేటర్ కరుణాకర్ వారికి వివరించారు. ఈ మేరకు సంబంధిత మండలాల ఎంపీడీవో, ఎంపీఓలకు కలెక్టర్ సూచనలు చేశారు. అలాగే వివిధ అంశాలపై వారు అడిగిన సందేహాలను నివృతినత చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో మొగులప్ప, జడ్పీసీఈవో అనిల్ కుమార్, అడిషనల్ ఆర్డీవో చంద్రశేఖర్, వివిధ మండలాలకు చెందిన ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

*జనగామ టౌన్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు గురువారంతో ముగిసినట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లాలో ఈనెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించగా, విద్యార్థిని విద్యార్థులకు గురువారం ఉదయం 9గంటలనుంచి 12గంటలకు నిర్వహించే ఒకేషనల్ పరీక్షలకు మొత్తం విద్యార్థులు 127మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 124మంది విద్యార్థులు హాజరుకాగా, ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు సహకారం అందచేసిన జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తోపాటు జిల్లా అధికారులకు ఇంటర్మీడియట్ సిబ్బందికి డీఐఈవో బైరి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియచేశారు.

# వరంగల్ నగరాన్ని దత్తత తీసుకొని బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాపాలను కడగాలి

**-వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

వరంగల్ నగరాన్ని దత్తత తీసుకొని బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాపాలను కడగాలని బడ్జెట్ సమవేశాల్లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీహాల్‌లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీప్‌దాస్‌మున్షీని కలిశారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా నాయిని మాట్లాడుతూ శాసనసభకు మొదటి సారిగా ఎన్నో ఆశలతో వచ్చిన మాకు ఎంతో హుందాగా ఉంటదని అనుకున్నాం. కానీ రెండు మూడు సార్లు గెలిచి శాసన సభలో అడుగు పెట్టిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, రెండు నెలలకే సహనం కోల్పోయి మాపై విమర్శలు చేస్తూ సలహాలు సూచనలు ఇవ్వకుండా, ఎక్కడ మా ప్రభుత్వంపై మంచి మార్కులు వస్తాయో మాపై ఈ విధంగా మాట్లాడటం బాదేస్తుందన్నారు. కడియం శ్రీహరి సీనియర్ నాయకులు మాకు ఆయనంటే గౌరవం వరంగల్‌కు ఎంతో చరిత్ర ఉంది అని చెప్పిన శ్రీహరి వరదలు వచ్చినప్పుడు హన్మకొండ నగరం మునిగి పోయినప్పుడు మీరు మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కడ పోయారు. ఎందుకు మాట్లా డలేదు. వరంగల్‌లోను ఆరు జిల్లాలుగా విభజించి 20 ఏళ్ల అభివృద్ధిలో వెనుకబడి నప్పుడు మీరు మీ ప్రభుత్వం ఎక్కడికి పోయింది. కొత్త ఆసుపత్రి కడుతున్నాం అని చెప్పి వరంగల్ సెంట్రల్ జైలు తరలించి ఆ స్థానంలో 18 అంతస్తులతో కడుతున్నామంటే సంతోసించాం. కొత్త మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి కడతామని చెప్పి సెంట్రల్ జైల్ పత్రాలు మహారాష్ట్ర బ్యాంకులో 1150లక్షల కోట్లు అప్పు తీసుకువచ్చి, 450 కోట్లు వరంగల్ మొఖానా కొట్టి మిగతా నిధులు రాష్ట్రానికి పట్టుకుపోయినప్పుడు కూడా ఏం మాట్లాడ లేదు. ప్రభుత్వంలో ఉండి ఉమ్మడి జిల్లా నుండి ప్రాతి నిధ్యవ వహించిన 10 మంది ఎమ్మెల్యేలు ఉండి ఏం మాట్లా డలేదు. వరం గల్ జిల్లాలో ఉంటే టైర్ రిట్రే డింగ్ ఫ్యాక్టరీ తరళి పోతుంటే మాట్లాడ లేదు. మెడికల్ అండ్ హెల్త్ రిజినల్ ఆఫీస్ తరలిపోతుంటే మాట్లాడలేదు. వరంగల్ జిల్లా 20 ఏళ్లు వెనక్కి పోవడానికి కారణం మీ ప్రభుత్వం, బీఆర్ఎస్ నాయకులు కాదా? ఈ రోజు వరంగల్ జిల్లాలో 10 సీట్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఇచ్చారంటే మీకు ఇంకా మీకు అర్థం కావడం లేదా? ఇంకా మీరు ప్రభుత్వంలో ఉన్నారు అనుకుంటున్నారా అని ప్రశ్నించారు.



# మేడారం మహాజాతర అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**-కలెక్టర్ సిక్తాపట్నాయక్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



అధికారులు సమన్వయంతో మేడారం మహాజాతరను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝూ అన్నారు. మేడారం మహాజాతర నేపథ్యంలో హనుమకొండ వరంగల్‌లోని పలు ప్రాంతాలను వివిధ శాఖల అధికారులతో కలిసి హనుమకొండ జిల్లా కలెక్టర్, వరంగల్ పోలీస్ కమీషనర్ గురువారం పరిశీలించారు. పోలీస్ కమీషనరేట్‌లో కమాండ్ కంట్రోల్‌రూమ్‌తో పాటు అలంకార్ జంక్షన్ ములుగు రోడ్డు జంక్షన్, పెద్దమ్మగడ్డ, ఆరెపల్లి, వరంగల్ బస్టాండ్ ప్రాంతాలను అధికారులతో కలిసి కలెక్టర్, పోలీస్ కమీషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్లు రాధికగుప్తా, మహేందర్‌జీ, సెంట్రల్ జోన్ డీసీప ఎం.ఎభారి, అర్టీసీ ఆర్ఎం శ్రీలత, ఏసీపీలు భోజరాజు, దేవేందర్‌రెడ్డి, కిరణ్‌కుమార్; బోనాల కిషన్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు శ్రీధర్, సీతారెడ్డి, సుజాత, ఆర్అండ్‌బి అధికారులు ఆర్టీసి అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ కమీషనర్‌ను కలిసిన నూతన ఏసిపిలు


ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని వివిధ డివిజన్లలోని నూతనంగా బాధ్యతలు చేపట్టిన నూతన ఏసీఈలు గురువారం వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌జాను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేశారు. పోలీస్ కమీషనర్ కల్సిన వారిలో కాజిపేట, నర్సంపేట, జనగామ, వర్ధన్నపేట, మామునూరు ఏసీపీలు తిరుమల్, కిరణ్‌కుమార్, దామోదర్‌రెడ్డి, నర్సయ్య, సతీష్‌బాబలు ఉన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేస్తూ బాధి తులకు సేవలం దించా లని, నిరంతరం తన పరిధిలో విధులు నిర్వ హించే అది.కారులు, సిబ్బంది పనితీరుపై పర్యవేక్షణ వుంచాలని పోలీస్ కమీషనర్ తెలిపారు.

# ధర్మపురి అరవింద్ స్వాగతం పలికిన బిజెపి నాయకులు

ప్రభాతవార్త- కరీమాబాద్:

వరంగల్ పర్యాటనలో భాగంగా నిజామాబాద్ పార్ల మెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్‌కి స్వాగతంకి పలికిన బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్‌కో ఆపరేటీవ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పాల్గొన్నారు.



# ఐనవోలు ఎంపిడివోగా పులి వెంకటేశ్వర్లు

ఐనవోలు,ఫిబ్రవరి02,ప్రభాతవార్త



ఐనవోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పులి వెంకటేశ్వర్లు బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు.మహబూబాబాద్ జిల్లా నుండి లోక్‌సభ సాధారణ ఎన్నికలలో భాగంగా బదిలీపై ఐనవోలుకు వచ్చారు.ఇక్కడ విధులు నిర్వ హించిన ఎంపిడివో వెంకటరమణ వరంగల్ జిల్లా వర్దన్నపేటకు బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా నూతన ఎంపిడివో మాట్లాడుతూ ప్రజలకు అను నిత్యం అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు. మండల ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చేస్తామన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు సహకరించాలన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీతకు అజర హాస్పిటల్‌లో ఘన సన్మానం

పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



ఇటీవల పద్మశ్రీ అవార్డు పొందిన గడ్డం సమ్మయ్య, ఆయన సతీమణి గడ్డం శ్రీరంజని గురువారం వైద్య పరీక్షల నిమిత్తం ఆజర హాస్పిటల్‌కు వచ్చారు. డా.షఫీ గుండె వైద్య నిపుణులను సంప్రదించేందుకు రాగా ఆజర హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్ డాక్టర్ శివ సుబ్రమణ్యం, మేనేజింగ్ డైరెక్టర్ డా.వెంకట రమణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ షఫీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తౌటివెంకటేష్ వీరందరూ కలిసి పద్మక్ష అవార్డు గ్రహీత సమ్మయ్య దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# కలెక్టర్‌ను కలిసిన ఎంపిడివోలు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను పలువురు ఎంపిడివోలు మర్యాదపూర్వకంగా గురువారం సాయంత్రం కలిసి పుష్ప గుచ్చాలని అందజేశారు. బుదవారం ఆయా మండలాలకు ఎంపి డివోలుగా బాధ్యతలు స్వీకరించగా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో పరకాల ఎంపిడివో పెద్ది అంజనేయులు, హసన్‌పర్తి, ఎంపిడివో ఐ.ప్రవీణ్, ఐనవోలు ఎంపిడివో పి.వెంకటేశ్వర్లు, ధర్మసాగర్, ఎంపిడివో కే.అనిల్‌కుమార్, ఎల్కతుర్తి ఎంపిడివో వన్ విజయ్‌కుమార్, శాయంపేట ఎంపిడివో ఏ.ఫణిచంద్ర, నడికూడ ఎంపిడివో సిహెచ్ శ్రీనివాస్, దామెర ఎంపిడివో జి.కల్పన తది తరులు ఉన్నారు.




# రాజ్యసభ సభ్యులుగా వద్దిరాజు రవిచంద్ర నామినేషన్ దాఖలు

**తూర్పులో బిఆర్ఎస్ నాయకులు సంబరాలు**

పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



రాజ్యసభ సభ్యులుగా వద్దిరాజు రవిచంద్ర పదవి కాలం ఏప్రిల్ 2న ముగియనుండడంతో ఈనెల 8న రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడింది. గురువారం నామినేషన్ చివరి రోజు కావడంతో వద్దిరాజు రవిచంద్రను రాజ్యసభ సభ్యులుగా తిరిగి కేసిఆర్ ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గంలోని పోచమ్మ మైదాన్ జంక్షన్‌లో 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి ఆధ్వర్యంలో వద్దిరాజు రవిచంద్ర అభిమానులతో పాటు బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్దఎత్తున బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు కిరణ్ కుమార్, టిఆర్ఎస్ నాయకులు బొల్లికొండ విజయలక్ష్మి, 22వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు రొయ్యల పావని, 13వ డివిజన్ అధ్యక్షుడు పాషా, జాగృతి తూర్పు కన్వీనర్ తాండ్ర భాస్కర్, వద్దిరాజు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# అయోధ్యకు వెళ్లే రామభక్తులకు శోభాయాత్ర

ములుగు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :



నేడు అయోధ్యకు బాలరాముడి దర్శనార్థం ములుగు జిల్లా నుండి 200 మంది రామభక్తులు బయలు దేరు చుండగా ములుగు లో శోభాయాత్ర నిర్వహించనున్నట్లు శ్రీ సీతా రామంజ నేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు గంద్రకోట కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు డిఎల్ఆర్ ఫంక్షన్ హాలు నుంచి శోభాయాత్ర నిర్వహిస్తామన్నారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్‌కు చేరుకొని అక్కడి నుండి ప్రత్యేక రైలులో అయోధ్యకు తరలివెళ్తామని తెలిపారు. రామ భక్తుల సౌకర్యం కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక రైలులో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 1400 మంది రామభక్తులతో తరలివెళ్లి 18న ఉదయం చేరుకొని బాలరాముడి దర్శనం చేసుకొని తిరిగి ఈ నెల 20 న ములుగుకు చేరుకుంటామని గంద్రకోట కుమార్ పేర్కొన్నారు.

# రామప్పను సందర్శించిన విదేశీయులు

వెంకటాపూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :

ప్రపంచ ప్రసిద్ధి చెంది యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని అస్ట్రేలియా దేశానికి చెందిన మార్టిన్, టోనీలు గురువారం సందర్శించారు. దేవాలయానికి చేరుకున్న వీరికి ఆలయ సిబ్బంది స్వాగతం పలికి రామలింగేశ్వర సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ ఆలయ శిల్ప సంపదను, చరిత్రను వివరించారు.



# జనగామ వార్త



## డీసీసీ కార్యాలయంలో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

*జనగామ టౌన్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :*

డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశానుసారం గురువారం జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సంత్‌సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు సేవాలాల్ మహారాజ్ సేవలను వివరించారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వారితో చరవాణిలో మాట్లాడుతూ వారి అభివృద్ధి కోసం ఎలాంటి కార్యక్రమాలు చేయాలని అడిగి తెలుసుకున్నారు. వారి అభివృద్ధికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో బంజార గిరిజనులకు కాంగ్రెస్‌పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం సేవాలాల్ మహ్రారాజ్ ఆశయ సాధనకోసం ముందుంటుందన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెంచారపు



బుచ్చిరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్ యాదవ్, ఆలేటి సిద్దిరాములు, మేడ శ్రీనివాస్, వంగాల కళ్యాణి మల్లారెడ్డి, జక్కుల అనిత, వేణుమాధవ్, లింగాల నర్సిరెడ్డి, గిరిజన సంఘాల నాయకులు భూక్య వాసునాయక్, బానోతు హరిలాల్‌నాయక్, లకావత్ నరేష్ నాయక్, చందునాయక్, కోటానాయక్, బన్సీనాయక్, రంగురవి, భాస్కర్, మోర్తాల ప్రభాకర్, దుర్గేశ్, మల్లేశ్, పాల్గొన్నారు.

## ఎల్‌బీస్టేడియంకు తరలిన గురుకుల టీచర్ల అభ్యర్థులు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో గురుకుల టీచర్ల అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందచేయనున్న నేపథ్యంలో జిల్లానుంచి ఎంపికైన 20మంది అభ్యర్థులను ప్రత్యేక బస్సులో గురువారం హైదరాబాద్‌కు తరలించారు. ఈసందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ అభ్యర్థులతో కూడిన బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అభ్యర్థులతోపాటు జిల్లాస్థాయి అధికారులు సైతం వెళ్లినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీఏవో వినోద్‌కుమార్, చేనేత అండ్ జౌళీశాఖ ఏడీ చౌడేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌జీవోస్ యూనియన్ పట్టణ అధ్యక్షులుగా రాజేష్

*జనగామ టౌన్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :*



టీఎన్‌జీవోస్ యూనియన్ జనగామ జిల్లాకేంద్రంలో పట్టణ శాఖ ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. గురువారం జనగామ జిల్లా టీఎన్‌జీవోస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఖాజాషరీఫ్ పర్యవేక్షణలో నిర్వహించిన ఎన్నికలకు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నికల అధికారిగా నిర్వహించగా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. టీఎన్‌జీవోస్ యూనియన్ జనగామ పట్టణ అధ్యక్షులుగా బి.రాజేష్, కార్యదర్శిగా యం.మధు, కోశాధికారిగా సెలస్త్రనా, ఉపాధ్యక్షులుగా జయలు, రమేష్, సహాయ కార్యదర్శిగా నూరొద్దీన్, లక్ష్మీ, వినయ్, రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి పెండెల శ్రీనివాస్, కోశాధికారి యండి.హఫీజ్, అసోసియేట్ అధ్యక్షులు సానం రాజనర్సయ్య, ఉపాధ్యక్షులు రాంనర్సయ్య, నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస మద్దతు ధరకు గ్యారంటీ ఇస్తాము

*బచ్చన్నపేట, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :*



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం స్వామినాథన్ సిఫారసును అమలుచేయకుండా మద్దతు ధర ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని కాంగ్రెస్‌పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాగానే స్వామినాథన్ సిఫారసును అమలు చేస్తామని రైతులకు కనీస మద్దతు ధరకు గ్యారంటీ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ రైతులకు భరోసా ఇచ్చారని, రైతులకు ఈ సంతోషకరమైన విషయం చెప్పినందుకు పార్టీ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందని కిసాన్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎండి.మసూద్, నల్లగోని బాలకిషన్, అల్వాల ఎల్లయ్య, నూకల బాల్‌రెడ్డి, జంగిటి విద్యానాథ్, గాలికృష్ణ, జిల్లెల్ల దయాకర్‌రెడ్డి, బండకింది హరిబాబు, దిడ్డిగ రమేష్, బందరం క్రాంతికుమార్, రామిని మధుసూదన్, జంగిలి స్వామి, గంధమల్ల జంపయ్య, లక్కర్సు వెంకటేశం, సందెల రాము, బొమ్మెర్ల వేణు వందన, బాలమణి పాల్గొన్నారు.

## ఘనంగా టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు ఖాజాషరీఫ్ జన్మదిన వేడుకలు

*జనగామ టౌన్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా టీఎన్‌జీవోస్ యూనియన్ అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ ఖాజా షరీఫ్ జన్మదిన వేడుకలను టీఎన్‌జీవోస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గురువారం యూనియన్ జిల్లా కార్యదర్శి పెండెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి యండి.హఫీజ్, ఉపాధ్యక్షులు చింత రాంనర్సయ్య, కొండా సంపత్కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి నాగార్జున్, కార్యవర్గ సభ్యులు బాబు, సంపూర్ణ, సుజాత, శారద, రమ, రేణుక, సైదా, యూనియన్ పట్టణ అధ్యక్షులు బి.రాజేష్, కార్యదర్శి మధు, లింగాలఘణపురం యూనిట్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ అధ్యక్షులు రాజేష్, కనకరాజు, జయ్యాలు, రమేష్, ఇంతియాజ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

*జనగామ టౌన్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :*

లంబాడి గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను గురువారం జనగామ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బోగ్ భండారో కార్యక్రమాన్ని రెండవ వార్డు కౌన్సిలర్ వాంకుడోతు అనిత స్వగృహం వద్ద ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు వాంకుడోతు అనిత మాట్లాడుతూ బాల బ్రహ్మచారి సేవలాల్ గిరిజన జాతికి దిశా నిర్దేశం చేసి ఆచార్య వ్యవహారాలను, సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని, అహింస మార్గంలో నడవాలని, ప్రపంచశాంతికి పాటుపడాలని జాతిమొత్తంను జాగృతం చేసిన మహాపురుషుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జడ్పీసీఈవో, అగ్రికల్చర్ ఎడి, ఉత్సవ కమిటీ నాయకులు వాసునాయక్, మిట్యా, కాలురాం, రాజేందర్, నరేష్, చందు, భిక్కు, నాగేందర్, హరిలాల్, మాల్య, కిషన్, దసురు, లచ్చిరామ్, మహేందర్, లాల్మ, వెంకన్న, భీమా, రఘు, దేవ, కృష్ణ, సీతారాంలతోపాటు నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ సంత్‌సేవాలాల్ జయంతి

*తరిగొప్పుల, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :*



లంబాడి గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సేవాలాల్ మహారజ్ 285వ జయంతిని సేవలాల్ సేన మండల అధ్యక్షుడు సభావట్ అల్పతినాయక్ ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు సేవాలాల్ మహారాజ్ 1739, ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా గుత్తి మండలం రాంజీ నాయక్ తండాలో, భీమానాయక్ ధర్మిని భాయి దంపతులకు జన్మించారని, 12సంవత్సరాల వయసులోనే ప్రకృతిని సమాజాన్ని అర్థం చేసుకుని ప్రకృతి ధర్మాల నుంచి సామాజిక విజ్ఞానం పొంది యావత్ బంజారా సమాజానికి దిశా నిర్దేశం చేసిన మహానుభావుడు అని కొనియాడారు. నవ సమాజ నిర్మాణంకోసం సేవలాల్ వేసిన బాటలు చిరస్థాయిగా నిలిచిపోతాయని, తండాలు అభివృద్ధి చెందే దాకా ఆ మహనీయుని స్ఫూర్తి కొనసాగుతూనే ఉంటుద న్నారు. ఎంపీటీసీ జూంలాల్ నాయక్, రాజునాయక్, కిషన్‌నాయక్, సుమన్, ప్రవీణ్‌నాయక్, బానోతు రమేష్, రాజు, జాదవ్, రవి, పింగిలి జగన్మోహన్‌రెడ్డి, జొన్నగోని సుదర్శన్‌గౌడ్, చెన్నూరి సంజీవ, తాళ్లపల్లి పోషయ్య, టోలియా, శ్రీకాంత్, బంజారా మహిళలు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షునిగా మహాత్మాచారి

*బచ్చన్నపేట, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :*



డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల సమన్వయ కమిటీ ఆధ్వర్య ంలో మండలం లోని బచ్చన్నపేట కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బచ్చన్నపేట అధ్యక్షునిగా కోడూరు మహ్రాత్మాచారి, ఉపాధ్యక్షులుగా గంధమల్ల కృష్ణయ్య, కవ్వం రాజిరెడ్డి, లక్కర్సు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కర్రె నరేష్, కోశాధికారిగా మినలాపురం సిద్దులు ఎన్నికయ్యారు. మహిళా కమిటీ అధ్యక్షులుగా నీల కృష్ణవేణి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమన్వయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామంలోని కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను కలుపుకుపోతూ అనునిత్యం కాంగ్రెస్‌పార్టీకోసం కృషిచేస్తామన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు అల్వాల ఎల్లయ్య, నల్లగోని బాలకిషన్‌గౌడ్, జిల్లెల్ల దయాకర్‌రెడ్డి, నూకల బాల్‌రెడ్డి, బొమ్మెర్ల వేణు వందన, ఈదులకంటి వెంకట్‌రెడ్డి, బండకింది హరిబాబు, నిడిగొండ శ్రీనివాస్, రామిని మదన్మోహన్, గాలికృష్ణ, నాయకులు గోలి బుచ్చిరాజు, దాచిపల్లి రాజయ్య, తమ్మడి మహేందర్, దేవరకొండ రమేష్, బుర్ర బాలమణి, సంపూర్ణ పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సంత్‌సేవాలాల్

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

సంత్‌సేవాలాల్ గిరిజనుల హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సేవాలాల్ 285వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం గిరిజనులు నర్సంపేటలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాధన్నపేట రోడ్డులో సేవాలాల్ దేవాలయం వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ గిరిజనుల హక్కుల సాధన కోసం వారి ఆచార సాంప్రదాయాలను పరిరక్షించడం కోసం సేవాలాల్ శాంతియుత పోరాటం చేశాడని ఆయన పోరాటాలను ఆదర్శంగా తీసుకొని గిరిజనులు ఐక్యంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో 40లక్షలకు పైగా ఉన్న గిరిజనుల లంబాడ జాతి ఆచార సాంప్రదాయాలు, బాష, వేశాదారణ ఆహారపు అలవాట్లు ఎంతో స్ఫూర్తి నిస్తాయని ఎన్నో సంవత్సరాలుగా వెనుకబడుతున్న గిరిజను అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలో గిరిజన లంబాడి కులస్తుల అభివృద్ధే ద్యేయంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ విశ్వప్రసాద్, కమీషనర్ శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, రంజిత్‌రెడ్డి, కౌన్సిలర్లు వేముల సాంబయ్యగౌడ్, ఎలకంటి విజయ్, బత్తిని రాజేందర్, ఒర్సు అంజలి, కాంగ్రెసన మండల పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, గిరిజన నాయకులు గోపాల్‌నాయక్, మోహన్‌నాయక్, శంకర్‌నాయక్, పద్మబాయి, రమాదేవి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.



**మున్సిపల్ కార్యాలయంలో....**

సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గుంటి రజిని కిషన్ సేవాలాల్ ఫోటోకు పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్, కౌన్సిలర్లు రాయిడి కీర్తి, ఎండి. పాషా, డిపిఎస్ ఆర్.వీరస్వామి, ఏఇ. శాంతిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో**

లంబాడీ-గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా జాతికి చేసిన సేవలు ఎనలేనివని బంజారా సాదు అజ్మీర యాకూబ్ మహారాజ్ అన్నారు. 285వ జయంతి వేడుకలు నల్లబెల్లి మండలంలోని మేడపల్లి శివారు లక్ష్మీతండా గ్రామంలో బంజారా సాదు అజ్మీర యాకూబ్ మహారాజ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బంజారా కులదైవాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాదు నెయ్యితో భోగ్ బండారో చేయగా వారి కుల దైవాలు ప్రత్యక్షం అయినట్లుగా భావిస్తూ జేజేలు పలికారు. అనంతరం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బంజారా సాదు అజ్మీర యాకూబ్ మహారాజ్ మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ మహారాజ్ బంజారా జాతికి చేసిన సేవలు ఎనలేనివని తెలిపారు. ప్రతీ తండాలో సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించాలని సాదు యాకూబ్ మహారాజ్ గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో తండా పెద్దమనిషి అజ్మీర బాసు నాయక్, మాజీ సర్పంచ్ తిరుపతి నాయక్, మాజీ ఎంపిటిసి పాండ్య భద్రు నాయక్, అజ్మీర చందర్ నాయక్, బానోతు మంజుల చందులాల్ నాయక్, మాలోతు భీక్య నాయక్, మోహన్ నాయక్, భద్రు నాయక్, సర్దార్ నాయక్, సుధాకరన నాయక్, బానోతు శ్రీనివాస్ నాయక్, భూక్యా సాయన్న నాయక్, బిచ్య నాయక్, అజ్మీర గణేష్ నాయక్, హర్జి నాయక్, సమ్మయ్య నాయక్, వీరన్న నాయక్, ధర్మరావుపేట మాజీ ఉప సర్పంచ్ భూక్య కౌక రవి నాయక్, అజ్మీర సమ్మక్క తుల్చ్య నాయక్, అజ్మీర విజయ భాస్కర్ నాయక్‌లతో పాటు వివిధ తండాల బంజారాలు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

మండలంలోని సూరిపల్లి గ్రామంలో బాదావత్ నగేష్ నాయక్ నిర్వహించిన సద్గురు సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పాల్గొని జయంతి ఉత్సవాల్లో పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి ఉత్సవాలు ప్రారంభించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, సూరిపల్లి ఎంపిటిసి మాదాటి శారద, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందుల కవిరాజ్, కోటగిరి సాంబయ్య సుధాకర్, వెంకన్న పాల్గొన్నారు.




## 36 మంది విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్స్

చెన్నారావుపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



స్థానిక ముగ్దుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహించినట్లు కళాశాల యజమాన్యం శంకర్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌కు చెంది ప్రముఖ ఎడ్వేద కంపెని వారిచే ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. బిటెక్ ఫైనలియర్‌కు చెందిన కంప్యూటర్ సైన్స్ సివిల్స్, ఈసీఈ, విభాగాలకు చెందిన సుమారు 200మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందన్నారు. కంపెనీ చీఫ్ సేల్స్ ఆఫీసర్ అవినేష్ వర్మ ఆధ్వర్యంలో మూడెంచల పద్దతితో పాటు రాతపరిక్ష, టెక్నికల్ రౌంట్ వంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అన్ని విభాగాల్లో ఎంపికైన 36మంది విద్యార్థులు కంపెనీ క్యాంపస్ ప్లేస్‌మెంట్‌కు ఎంపిక కావడం జరిగిందన్నారు. వారందరికి నియామకపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ప్లేస్మెంట్‌కు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం దేవేందర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ వాహిణిదేవి, ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ వీజానకి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాస్‌రావు, ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను సన్మానించిన స్థానికులు

నల్లబెల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్కను నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన స్థానిక గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు శాలువా కప్పి ఘనంగా సన్మానించడంతోపాటు రాష్ట్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టినందుకుగాను సీత్కకకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజల ఐక్యమత్యంతో గ్రామాల అభివృద్ధి

దుగ్గొండి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

ప్రజల ఐక్యమత్యంతో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ప్రత్యేకాధికారి స్థానిక తహసీల్దార్ రవిచంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం పారిశుద్ధ్య పనులపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రణాళిక తీసుకోవాలన్నారు. గ్రామంలో సమస్యల గురించి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రామస్వామి పాఠశాల పలు సమస్యల గురించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, అంగన్వాడి టీచర్ శ్రీదేవి, ఆశా కార్యకర్తలు సరళ, రాధిక, సిబ్బంది, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-మాజీ ఎమ్మెల్యే ధర్మారావు**

నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



రాభోయే లోక్ సభ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే బిజెపి వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జి మార్తినేని ధర్మారావు అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీని మూడోసారి అధికారంలోకి తీసుకురావడం కోసం కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేసి విజయాన్ని చేకూర్చాలన్నారు. మోడిని మూడో సారి ప్రధానిగా చేసేందుకు ప్రతి ఒక్కరు కష్టపడాలన్నారు. ఈ సమావేశంలో మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రభారి సత్యపాల్‌రెడ్డి, వడ్డేపెల్లి నర్సింహరాములు, రేసు శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం, సతీష్, కంబంపాటి పుల్లారావు, రాణాప్రతాప్‌రెడ్డి, యువమోర్చ జిల్లా అధ్యక్షుడు భరత్‌వీరు, మహిళా మోర్చ అధ్యక్షురాలు కళ్యాణి, కౌన్సిలర్లు, రాజు, పూల్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిని కలిసిన నర్సంపేట నూతన ఏసీపీ

నర్సంపేట,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నర్సంపేట డివిజనల్ నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్ గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మర్యాద పూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మ భిక్షం పోరాట స్ఫూతితో పోరాటాలకు సిద్ధం కావాలి

నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



బొమ్మగాని ధర్మం భిక్ష 102వ జయంతి సందర్భంగా గురువారం నర్సంపేట ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ గీత పని వాళ్ళ సంఘం జిల్లా ప్రధాన క్యాదర్శి బైరి తిరుపతి అధ్యక్షతన జరిగిన సభలో పండ్ల పంపిణీ చేసి పంజాల రమేష్ మాట్లాడుతూ ధర్మ భిక్షం గీత కార్మికుల సమస్యలు పేద ప్రజల సమస్యలపై పార్లమెంట్‌లో గలమెత్తి దున్నేవాడికే భూమి కావాలని గీసే వాడిదే తాడి చెట్టు అని చట్టాలను తీసుకురావడానికి ఎంతో కృషి చేశారని ఆయన నిజాయితీకి నిలువుటద్దమని మూడుసార్లు ఎమ్మెల్యేగా రెండు సార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికై నిస్వార్ధంతో ప్రజాసేవలో ఉంటూ ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావించి ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించి ప్రజా వ్యతిరేక ప్రభుత్వ పాలకులను నిలదీసి పోరాడిన నిస్వార్ధపరుడు ధర్మభిక్షం అని అన్నారు. అలాంటి మహానుభావుని స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బికెఎంపి జిల్లా కార్యదర్శి అక్కెపల్లి రమేష్, ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు కోరబోయిన కుమారస్వామి, ఏఐటిసి జిల్లా గౌరవ అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్, వృత్తి సంఘాల నాయకులు ఇల్లందుల సాంబయ్య, అయితే యాకోబు, గడ్డం నాగరాజు, గద్ద రవి తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడిగా లింగమూర్తి

<u>*చెన్నారావుపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*</u>

తెలంగాణ ఉద్యమకారుల సంఘం నూతన మండల కమిటిని సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా ఉప్పునూతుల లింగమూర్తి(కోనాపురం), గౌరవ అధ్యక్షులుగా ఆంగోతు వీరాసింగ్(ధర్మతండా), ఉపాధ్యక్షులుగా ఊద్గుల సాంబయ్య(ఉప్పరపల్లి), కాటి రాంబాబు(కట్టయ్యపల్లి), ప్రధాన కార్యదర్శిగా మేడిద లక్ష్మారెడ్డి(ఖాదర్‌పేట), కార్యదర్శిగా బానోతు గణేష (పదహారుచింతల్‌తండా), సహాయ కార్యదర్శిగా శీలం రాజు(అమీనాబాద్), కోశాధికారిగా సింగారపు సునిల్, సహాయ గౌరవ అధ్యక్షులుగా బోడ అరుణ్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు



మల్లాడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సొడగాని రాజవీరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం చేపట్టిన తెలంగాణ ఉద్యమంలో తామంతా పార్టీలకు అతీతంగా పాల్గొన్నామన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా పనిచేశామన్నారు. పగలనక, రాత్రనక ఎన్నో ఇబ్బందులు ఎదురైనా పనిచేశామన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నప్పటికి రాష్ట్రం కోసం శ్రమించామన్నారు. అలాంటి తమకు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కనీస గుర్తింపు కూడా లేకుండా పోయిందన్నారు. కొత్తగా తెచ్చుకున్న తెలంగాణ స్వార్ధ్యపరుల చేతుల్లోకి పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమకు తగిన గుర్తింపు వస్తుందనే మంచి ఆశతో ఉన్నామన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యమకారులకు ఇంటి స్థలంతో పాటు పెన్షన్ మంజూరి చేస్తామని హామి ఇచ్చారన్నారు. ఇట్టి హామీలు నెరవేరాలని తాము ఆకాంక్షిస్తున్నామన్నారు. ఇందుకోసం తామంతా పార్టీలకు అతీతంగా ప్రభుత్వానికి అండగా ఉంటామన్నారు.

## తాసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రహ్లాద్

<u>*చిట్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*</u>



చిట్యాల తహాశీల్దార్‌గా ఆర్.ప్రహ్లాద్ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన తాసీల్దార్ సుమన్‌ను ఆదిలాబాద్ జిల్లాకు బదిలీ చేయగా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండల తాసీల్దార్ ప్రహ్లాద్‌ను చిట్యాల తాసీల్దార్‌గా నియమించారు. ఈమేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసీల్దార్ ప్రహ్లాద్‌ను నాయబ్ తాసీల్దార్ శివతేజ, గిర్దావర్ రాజు, జూనియర్ అసిస్టెంట్ ప్రేమ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ శశి, కార్యాలయ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

<u>*దుగ్గొండి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*</u>




బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని స్థానిక ఎస్ఐ పరమేష్ అర్థిక అక్షరాస్యత నిపుణురాలు, సుజాత అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో గురువారం మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు బాలల గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయసు నిండని పిల్లలను పెళ్ళిల్లు చేస్తే అనారోగ్యాల భారిన పడుతారన్నారు. బాల్యవివాహాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. చిన్నపిల్లలను అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం స్థానిక పోలీస్టేషన్‌కు విద్యార్థులను తీసుకెళ్లి కేసులను ఎలా నమోదు చేయాలి పోలీసులు డ్యూటి ఎలా చేయాలి పలు చట్టాలపైన విద్యార్థులకు అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎలగొండ రామస్వామి, ఉపాధ్యాయులు ఎం.ఎ. అజీజ్, అహ్మద్, పీఈటి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, అంగన్‌వాడి టీచర్ శ్రీదేవి, ఏఎన్ఎం సరస్వతి, సిఆర్‌పి సరిత, ఆశా కార్యకర్తలు రాధిక, సరళ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయిలకు ఎదగాలి

<u>*నెక్కొండ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*</u>



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని నెక్కొండ ఎస్ఐ జానీపాషా అన్నారు. గురువారం నెక్కొండ ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థుల వీడ్కోల వేడుకలకు ఆయనై హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని, పరీక్షల అనంతరం ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ప్రణయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి రిజల్ట్స్ తీసుకురావాలని 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని మంచి కోర్సులను ఎన్నుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీజీటీ హింది విభాగంలో రాష్టంలో మొదటి ర్యాంకు

<u>*దుగ్గొండి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*</u>

మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో తేజావత్ వీరేందర్ ఉపాధ్యాయునిగి విధులు నిర్వహిస్తున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. గురువారం తెలంగాణ స్టేట్ గురుకుల పోస్టులు విడుదల చేసిన ఫలితాల్లో పీజీటీ హింది విభాగంలో వీరేందర్ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారన్నారు. అనంతరం ఉపాధ్యాయున్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం శ్రమించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజీటీలో హింది విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, సుకుమార్, ప్రభాకర్, రాజు, సోమరాణి, సమత, కోటి, కిరణ్, రమేష్, బషీర్, కృష్ణమూర్తి, సందీప్, రమేష్, లక్ష్మణ్, సునిత, అనిత, ప్రేమలత, శారద పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన పిసిసి సభ్యులు

<u>*నెక్కొండ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*</u>



నెక్కొండ పట్టణానికి చెందిన మునుకుంట్ల వసంత వెంకన్న గార్ల కుమార్తె ఇందిరా- రామకృష్ణల వివాహానికి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించిన పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు మండల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, సింగం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ ట్రెజరీ అధికారికి ఘనంగా సన్మానం

<u>*నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*</u>



నర్సంపేట సబ్ ట్రెజరీ అధికారి సిహెచ్ కృష్ణ ప్రసాద్‌ను నర్సంపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాటాట్లడుతూ విధి నిర్వహణలో విశిష్ట సేవలను అందించినందుకు గాను ప్రభుత్వం గుర్తించి ఇటీవల గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ పురస్కారాన్ని ఆయనకు అందజేశారని ఆయన గుర్తు చేశారు. అనంతరం ఈ పురస్కారం పొందిన సందర్భంగా నర్సంపేట డిగ్రీ కళాశాలలోని ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.శ్రీధర్, పరీక్ష నియంత్రణ అధికారి డాక్టర్ ఐ.శివనాగ శ్రీను, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం.నరేందర్, డాక్టర్ బి.విష్ణుకుమార్, డాక్టర్ టి సుమతి, డాక్టర్ లఖన్‌సింగ్, డాక్టర్ బి.రమేష్, సమ్మయ్య, శైలజ, ప్రసూన కుమారస్వామి, పూర్ణచందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమీషనర్‌ను సన్మానించిన మెప్మా సిబ్బంది

<u>*నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*</u>



నర్సంపేట మున్సిపల్ కమీషనర్‌గా విధుల్లో చేరిన శ్రీనివాస్‌ను గురువారం మెప్మాసిబ్బంది శాంతి సమాఖ్య సభ్యులు గురువారం సన్మానించారు. టిఎల్ఎఫ్ అద్యక్షురాలు రమాదేవి, కోశాధికారి ఎస్‌కే.ఖాజాబి, ఆర్‌పి ఆర్.రమాదేవి, సిఎల్‌ఆర్‌పి సుమలత, ఆర్‌పిలు భాగ్యలక్ష్మి, హైమావతి, అనిత, యశోద తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాల సవరణ

<u>*నర్సంపేట. ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*</u>

దేశవ్యాప్తంగా శుక్రవారం జరిగే సార్వత్రిక సమ్మె,గ్రామీణ బంద్ జయప్రదం చేయాలని గురువారం నర్సంపేట పట్టణంలో కార్మిక సంఘాలు(బిఆర్‌టియు, జిఐటియు, ఏఐఎఫ్‌టియు, ఏఐఎఫ్‌టియుసి,ఐఎఫ్‌టియు) రైతు సంఘాలు,వ్యవసాయ కార్మిక సంఘాలు సంయుక్తంగా ఆర్ అండ్ గెస్ట్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా పాకాల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం రైతు సంఘం జిల్లా కార్యదర్శి కోరబోయిన కుమారస్వామి, రాష్ట్ర అధ్యక్షుడు మల్లేష్, డిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గుంపల్లి మునీశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి బ్యాంక్ రైల్వే



సింగరేణి లాంటి సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని దీనికి వ్యతిరేకంగా రైతాంగం కార్మిక వరకు ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని మట్టి కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అనంతగిరి రవి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు హనుమకొండ శ్రీధర్, రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, ఏఐఎఫ్టియు న్యూ జిల్లా కార్యదర్శి ఎల్లన్న, భవన కార్మిక సంఘం అధ్యక్షుడు రుద్రారపు పైడయ్య,హమాలి డివిజన్ అధ్యక్షుడు బొల్లం రపసాద్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బాలకృష్ణ, కందికొండ రాజు, జనార్ధన్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# పోలీసుల పహారాలో సేవాలాల్ జయంతి వేడుకలు

మహబూబాబాద్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా అనంతాద్రి గుడి ప్రక్కన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ స్థలంలో సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు గురువారం పోలీసుల పహారా మధ్య జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే వేడుకలకు రాకముందే మాజీ ఎమ్మెల్యే అక్కడకు చేరుకొని సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో కొన్ని కార్యక్రమాలను చేయడంతో ఒక్కసారిగా ఉద్విగ్న వాతావరణం నెలకొంది. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు రాకముందే కార్యక్రమాలను ఎలా కొనసాగిస్తారని బంజారా నాయకులు



చర్చించుకున్నారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు, మరికొంత మంది బిఆర్ఎస్ నాయకులు వాగ్వాదానికి దిగడంతో పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులుభారీ సంఖ్యలో అక్కడకు చేరుకొని కార్యక్రమాన్ని సజావుగా జరిగేలా చూశారు. బంజారుల ఆరాధ్యదైవం సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు పోలీసుల భారీ బందోబస్తు మధ్య జరుగడం ఎంటని బంజారులు చర్చించుకున్నారు. వీటంతటికి కారణం అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నాయకులు మేమే నాయకులం, మా ఆధ్వర్యంలోనే వేడుకలు జరుగాలనే పంతమే ఈ తతంగానికి కారణం అయిందని బంజారా సోదరులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా చివరకు పోలీసుల బందోబస్తు నడుమ సేవాలాల్ జయంతి వేడుకలు జరిగాయి.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

మహబూబాబాద్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త



శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ గురువారం స్థానిక పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ లాంబడి జాతిని చైతన్యం చేస్తూ సన్మార్గంలో నడువాలన్నారు. నిజాయితీగా కష్టపడి పైకి రావాలని స్వార్థం లేకుండా ప్రామాణికంగా జీవించాలన్నారు. అహింసా మార్గంలో పయనించాలని విలువల కోసం, ధర్మం కోసం నిలబడాలని అన్నారు. పృద్వీరాజ్, మనోహర్ చౌహన్, హుస్సేన్‌నాయక్, భావ్‌సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికునికి ఘన నివాళులు

మరిపెడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్త



మండలంలోని వీరారం భవన నిర్మాణ కార్మికసంఘం గ్రామ నాయకులు గాజుల రమేష్(35)అనారోగ్యంతో గురువారం మృతిచెందారకు. విషయం తెలుసుకున్న సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య సహాయ కార్యదర్శి రాంబాబులు మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల ఉపాధ్యక్షుడు ముత్తయ్య, నాయకులు సుంకరి వెంకన్న, బెల్లం పాపయ్య, శ్రీరాములు, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి బంద్‌ను విజయవంతం చేయాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త

బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు చేపట్టిన బంద్‌లో అన్నివర్గాల వారు పాల్గొని విజయవంతం చేయాలని వామపక్ష పార్టీల నేతలు బి.విజయసారధి, సాదుల శ్రీనివాస్, మండల వెంకన్న, చిన్న చంద్రన్నలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక వివేకానంద సెంటర్ నుండి తహశీల్దారు కార్యాలయం వరకు వామపక్ష పార్టీల నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పదేండ్ల మోదీపాలనలో రైతులు, కార్మికులు, అన్నివర్గాల ప్రజలు వెనుకబడిపోయారన్నారు. మతోన్మాద రాజకీయాలతో దేశాన్ని మోడి విభజించి పాలిస్తున్నాడని ఆరోపించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిగా ఓడించాలన్నారు. రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూలగొడుతూ ప్రజాస్వామ్యాన్ని మంటగల్పుతున్నారన్నారు. మోడి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తలపెట్టిన బంద్‌లో జిల్లాలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, రైతులు, కార్మికులు, ఉద్యోగస్తులు, అసంఘటిత, సంఘటిత కార్మికులు పార్టీలకతీతంగా బంద్‌లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వామపక్షపార్టీల నాయకులు అజయ్‌సారధి, ఆకుల రాజు, లింగ్యానాయక్, జగ్గన్న, ఐలయ్య, పెరుకు కుమార్, రేషపల్లి నవీన్, అలువాల వీరయ్య, కుంట ఉపేందర్, పాండురంగాచారి, వెంకన్న, రాజమౌళి, వీరన్న, నాగన్న, ఎస్.కె బాబు, కోటేష్, సందీప్, శంకర్, యాకన్న, రజాక్, రమేష్, మల్లికార్జున్, మల్లయ్య, బాలాజీ, రమేష్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

## ఘనంగా బెల్లయ్యనాయక్ పెళ్లిరోజు వేడుకలు

మహబూబాబాద్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త



ఏఐసిసి ఆదివాసి కాంగ్రెస్ జాతీయ వైస్‌చైర్మన్, టిపిసిసి ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ పెళ్లిరోజు వేడుకలను గురువారం టిపిసిసి ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే అభ్యుదయ బావాలతో పోరాట పటిమతో నాయకత్వ లక్షణాలను పునికిపుచ్చుకొని 25సంవత్సరాల క్రితమే లంబాడి హక్కుల కోసం పోరాటం చేసి లంబాడి హక్కుల కోసం పోరాడిన వ్యక్తి బెల్లయ్యనాయక్ అని కొనియాడారు. ఉన్నత విద్యావంతులు, పోరాట పటిమ కలిగిన బెల్లయ్యనాయక్‌ను చట్టసభల్లోకి తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆరేంధ్ర వెంకటేశ్వర్‌చారి, లింగాల వీరభద్రం, మేకల శివయాదవ్, పుణ్యపుర్తి ఐలయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

కురవి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త



మండలంలోని నేరడ గ్రామం బాల్యతండాలో సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను గురువారం సేవాలాల్ సేన డోర్నకల్ ఇంచార్జ్ భూక్య నరేష్‌నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తండావాసులు బోగ్‌బండారో కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.గిరిజన సంఘం ఆధ్వర్యంలో.. కురవి మండలకేంద్రంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాలోతు కిషన్‌నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. సేవాలాల్ స్పూర్తితోనే గిరిజన సంఘం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు దేవానాయక్, రాజునాయక్, బాలునాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.బిఎస్పి ఆధ్వర్యంలో.. బంజారుల ఆరాధ్యదైవం సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను బిఎస్పి డోర్నకల్ నియోజకవర్గ అధ్యక్షుడు బాషిపంగు మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థిరనివాసం లేని బంజార జాతిని మెల్కొలిపి చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, జీవహింస చేయవద్దని బంజారుల్లో చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, ఐతం ఉపేందర్, పోలేపాక ప్రవీణ్‌కుమార్, హలావత్ ప్రమీలనాయక్, అజ్మీరభద్రునాయక్, రంజిత్‌నాయక్, బివిఎఫ్ నాయకులు పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.





## మరిపెడ మున్సిపల్ కమిషనర్‌గా స్వామి

మరిపెడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్త

మరిపెడ మున్సిపాలిటి నూతన కమిషనర్‌గా ఎన్.వెంకటస్వామి గురువారం బాధ్యతలు స్వీకరించారు. నర్సంపేట నుండి బదిలీపై మరిపెడకు రాగా గతంలో ఇక్కడ పనిచేసిన ఎ.రాజు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు. కాగా నూతన కమిషనర్‌కు పాత మేనజర్ మురళీకృష్ణ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికి పదవి బాధ్యతలు అప్పగించారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. కాగా మున్సిపల్ మేనేజర్‌గా పనిచేసిన మురళీకృష్ణ పదోన్నతిపై మంచిర్యాల జిల్లా కేతన్ మున్సిపల్ కమిషనర్‌గా వెళ్లారు. ఆర్.వో సంపత్‌కుమార్, ఆర్.ఐ ఏకలవ్య, వార్డు అధికారులు షేక్ పాషా, యాకయ్య, రాములు, రాధిక, ప్రభాకర్, హెల్త్‌ఇన్స్‌పెక్టర్, బిల్ కలెక్టర్లు అన్నారి, శ్రీను, నాగరాజు, గణేష్ పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులు నిర్వహించాలి

మరిపెడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్త



అంగన్వాడి టీచర్లు, ఆయాలు సమన్వయంతో పనిచేస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తించాలని మరిపెడ సిడిపిఓ శిరీష అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని బ్యాంకు కాలనీలో అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లల హాజరుపట్టిక, స్టాక్ రిజిస్టర్, గర్భిణీ బాలింతలు కొరకు వండిన పప్పు, భోజనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భిణీ, బాలింతలు, అంగన్వాడి కేంద్రాలలోనే పౌష్టిక ఆహారాన్ని భుజించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పౌష్టికాహారాన్ని అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ తనిఖీలో అంగన్వాడి టీచర్ కారంపూడి శ్రీమతి, హెల్పర్ ఆర్.మాధవి తదితరులు ఉన్నారు.

# పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసింది

**బిఆర్ఎస్‌పై నమ్మకం లేకనే కాంగ్రెస్‌కు పట్టం**

**అసెంబ్లీకి రాకుండా కేసిఆర్ సభలు ఏంటి ?**

**ఆరు గ్యారంటీలను సిఎం పక్కాగా అమలు చేస్తారు**

**కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు బాదం ప్రవీణ్**

*ములుగు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :*

పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు బాదం ప్రవీణ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన పది సంవత్సరాలలో రాష్ట్రంలో నిరుద్యోగ యువత కోసం, రైతుల కోసం ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్టుల పేరుతో అక్రమంగా సంపాదించుకున్న కేసిఆర్, హరీష్ రావు, కేటిఆర్ నేడు ప్రజా సంక్షేమం గురించి మాట్లాడటం సిగ్గుచేటుగా ఉందన్నారు. పదేళ్ల కుటుంబ పాలనలో తెలంగాణ ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ముఖ్యంగా నిరుద్యోగ యువత రోడ్డున పడిందని ఆయన ఆవేదన చెందారు. టిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం లేకనే కాంగ్రెస్‌కు పట్టం కట్టిందని అన్నారు. తెలంగాణ ప్రజానీకం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు కూడా గడువక ముందే కాంగ్రెస్ ప్రభుత్వం పై టిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం ఎంత వరకు సమ ంజసమని ఆయన ప్రశ్ని ంచారు. తెలంగాణలో అద్భుతం సృష్ ్టించామని గొప్పలు చెప్పిన సీఎం కేసిఆర్‌కు నేడు మేడిగడ్డ పరిస్థితి కనిపించడం లేదా అని ఆయన అన్నారు. కట్టెలో కాలే వరకు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని బహిరంగ సభలో మాట్లాడటం సిగ్గుచేటని బాదం ప్రవీణ్ తెలిపారు. ప్రజా సమస్యలపై నిజంగా పోరాటం చేయాలనుకుంటే అసెంబ్లీకి ఎందుకు రాలేదని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ స్కీములను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వంద శాతం అమలు చేస్తాడని ఆయన స్పష్టం చేశారు. వివరించారు.



# అభివృద్ధి పనుల పరిశీలన

*పెద్దవంగర,ఫిబ్రవరి15,ప్రభాతవార్త*



పెద్దవంగర మండల అభివృద్ధి అధికారిగా వేణుమాధవ్ నియామకం అయ్యారు. ఈ మేరకు గురువారం పెద్దవంగర గ్రామపంచాయతీ సభ్యులతో కలసి వ్యక్తిగత మరుగుదొడ్ల ఫొటో క్యాప్చరింగ్ పరిశీలనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వయంగా ఫొటో క్యాప్చరింగ్ చేసి వివరాలు నమోదు చేసుకున్నారు. ఆయన వెంట ఎస్‌బిఎం జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి కార్యక్రమంలో పాల్గొన్న హ్యూమన్ రైట్స్ వరంగల్ జిల్లా ప్రెసిడెంట్

*ప్రభాతవార్త-కరీమాబాద్:*

కరీమాబాద్ బొడ్రాయి కార్యక్రమంలో గురువారం హ్యూమన్ రైట్స్ వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ చోల్లేటి కిరణ్ మరియు కమిటీ సభ్యులు పాల్గొని అందరూ సఖసంతోషాలతో వర్ధిల్లాలి అని అమ్మవార్లను కోరుకోవడం జరిగింది.

# పరీక్షలపై భయాందోళన వద్దు డాక్టర్ ప్రహసిత్

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*



పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు భయాందోళన చెందొద్దని మానసిక వైద్యాధికారులు డాక్టర్ ప్రహసిత్ సూచించారు. గురువారం ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ బండి కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానసిక వైద్యులు హాజరై, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదవ తరగతి, ఇంటర్మీడియట్ హాజరయ్యే విద్యార్థులు మానసికంగా ఉల్లాసంగా, శారీరకంగా ఉత్సాహంగా ఉండి పరీక్షలపై భయాందోళన వీడి ఇతరుల విద్యార్థులతో పోల్చుకోకుండా ప్రతిరోజు ఒక గంట సమయం వెచ్చించ జరిగిన పాఠ్యాంశాలను పున: పరిశీలన చేసుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందమైన సదానందం, కవిత, రమాదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశవాణిలో కన్నుల పండుగగా కిసాన్ దినోత్సవం

**-ఆకాశవాణి వరంగల్ కేంద్రంలో రేడియో కిసాన్ దినోత్సవం**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

ఆకాశవాణి వరంగల్ కేంద్రంలో రేడియో కిసాన్ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం ఆకాశవాణి కార్యక్రమం నిర్వాహకులు ఇల్లందుల రవికుమార్ అధ్యక్షతన జరిగింది ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15వ తేదిని రేడియో కిసాన్ దినోత్సవంగా పరిగణిస్తున్నామని గత 2004 సంవత్సరంలో ప్రారంభమైన కిసాన్‌వాని కార్యక్రమాలు నేటితో రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. వరంగల్ ప్రాంతీయ పరిశోధన స్థానం సహసంచాలకులు డాక్టర్ ఆర్.ఉమారెడ్డి, పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అవినాష్ పశు వైద్య కళాశాల ఆచార్యులు సురేష్ రాథోడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని రైతు సోదరులు ఉద్దేశించి ప్రసంగించారు. ముందుగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఉమారెడ్డి మాట్లాడుతూ ఆకాశావాణి ప్రసారం చేసే వ్యవసాయ కార్యక్రమాల గురించి ఆకాశవాణి వినటం వల్ల ప్రయోజనాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆకాశావాణి సిబ్బంది, కుమారస్వామి, శివశంకర్, శ్రీనివాసాచార్య, శ్రీనివాస, రాజు, ఉషశ్రీ, బాలరాజు, రామమూర్తి, సురేష్‌కుమార్, విజయలక్ష్మి, రామ మోహన్, చందు, అనిల్, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# కరీంనగర్ ఎంపీ సీటు కాంగ్రెస్‌కే గెలుస్తుంది

**-సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గజ్జల రమేష్**

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*



కరీంనగర్ పార్లమెంటరీ ఎంపీ సీటు కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తాడని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గజ్జల సురేష్ జోష్యం చెప్పారు. గురువారం రోజున ప్రభాతవార్తతో వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించి గత ప్రభుత్వాలు లోపాలను సవరించి 6 గ్యారంటీ పథకాలతో తెలంగాణ ప్రజల మనసు దోచుకుందని అన్నారు. తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని హుస్నాబాద్ నియోజకవర్గ ముద్దుబిడ్డ రైతన్నల ఆశాజ్యోతి అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపీ టికెట్ ఇచ్చి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీ సీటుకు కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రం స్వారీ చేస్తుందని ఆనందం వ్యక్తం చేశారు.

# తొర్రూరు వార్త

# రాజ్యసభకు రవిచంద్ర ఎంపికచేయడం పట్ల హర్షం

*నెల్లికుదురు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ రాజ్యసభ అభ్యర్థిగా మున్నూరుకాపు ముద్దుబిడ్డ వద్దిరాజు రవిచంద్రను పార్టీ అధినేత కేసిఆర్ 2వ సారి ప్రకటించడం పట్ల బిఆర్ఎస్ మండల వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో మాట ్లాడుతూ.....రాజ్యసభ నామి నేషన్లకు గడువు 15తో ము గియడంతో బిఆర్ఎస్ అది ష్టానం కేసిఆర్ అదేశాలతో రాజ్యసభ ఎంపి అభ్యర్థిగా నామినేషన్ వేయడంతో బిఆర్ఎస్ పార్టీ బలం ప్రకారం రాజ్యసభ సీటు దక్కిందన్నారు, దీనితో 2వ సారి రాజ్యసభ సభ్యులుగా అవకాశం కల్పించడం పట్ల అనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# బంజారాల ఆరాధ్యదైవం సంత్‌సేవాలాల్

*నర్సింహులపేట,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



గిరిజనుల ఆరాధ్యదైవం, బంజారాల అభ్యున్నతికోసం కృషిచేసిన మహానీయుడు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని పిసిసి సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మినారాయణ అన్నారు. గురువారం మండలంలోని సద్గురు సంత్ శ్రీశ్రీశ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్ 295వ సందర్భంగా ఆజ్మీర తండా శివారు ఎర్రకుంట తండ సమీపంలోని సేవాలాల్ మహారాజ్ ఆలయంలో జయంతి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు బోగ్‌పండారే కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ.....గిరిజనుల జీవితాలకు దిక్సూచీ సేవాలాల్ హహారాజ్ అని వారి ఆశయసాధనకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఎచ్‌పిఎస్ సభ్యుడు సుధాకర్ నాయక్, సేవాలాల్ ఆలయ పూజారి బానోతు వెంకన్న, గిరిజన నాయకులు రమేష్, బాస్కర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

*చిన్నగూడూరు,ఫిబ్రవరి15,ప్రభాతవార్త*

శ్రీశ్రీశ్రీ సంత్‌సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి వేడుకలను గురువారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో గ్రామ అధ్యక్షుడు ఆంగోతు జగన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వెనుకబడిపోయిన లంబాడ జాతిని ఏకతాటిపైకి తీసుకొచ్చి వారిలో చైతన్యం కల్పించిన మహనీయుడు సేవాలాల్ మహరాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, ధర్మసోత్ వెంకటయ్య, రామకోటి, మేగ్యనాయక్ తండావాసులు తదితరులు పాల్గొన్నార



# గబ్బిలాలమడుగు జాతరకు ఏర్పాట్లు

## తాత్కాలిక రోడ్డు పనులు ప్రారంభం

*గూడూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

మండలంలోని ఏపూరు సమీపంలో గబ్బిలాలమడుగు సమ్మక్క, సారాలమ్మ జాతర నిర్వహణ కొరకు చురుకుగా ఏర్పాట్లు చేస్తున్నారు. పెద్ద మేడారం జాతరకు అనుబంధంగా రెండు దశాబ్దాల క్రితం ఇక్కడ ఈ జాతర నిర్వహణ ప్రారంభించి ప్రతి రెండేళ్లకు మహాజాతర, యేడాదికోసారి మినీ జాతర నిర్వహిస్తు వస్తున్నారు. పాకాల వాగు పక్కనే జాతర ప్రాంగణం ఏర్పాటు చేసి వనదేవతలకు గద్దెలు నిర్మించారు. ఈ సంవత్సరం కూడా ఈనెల 21 నుండి నాలుగు రోజుల పాటుసమ్మక్క, సారాలమ్మ దేవతల మహాజాతర ఘనంగా నిర్వహించేందుకు గబ్బిలాలమడుగును సిద్ధం చేస్తున్నారు. జాతర సాంప్రదాయంలో భాగంగా ఈనెల 7న గుడి మెలుగుడు, 14న మండ మెలుగుడు వేడుకలు నిర్వహించారు. అయితే ఈ జాతర ప్రాంగణానికి వెళ్లేందుకు కొంతమేర దారి సరిగా లేక సమీపంలోని వాహనాలు వెళ్లని పరిస్థితి ఉండడంతో ఈ సంవత్సరం ఆ సమస్య నుండి బయట పడేందుకు నిర్వాహణ కమిటీ సభ్యులు చర్యలకు ఉపక్రమించారు. కమిటీలో సభ్యులుగా ఉన్న బొల్లెపెల్లి, ఏపూరు, బ్రాహ్మణపల్లి గ్రామ వాసులు ఈ దిశగా ఆలోచన చేసి దారి కొరకు స్థలం ఖరీదు చేసారు. ఇందుకొరకు స్వంతంగా అందరు కలిసి రూ.5 లక్షల వరకు వెచ్చించి దారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈమేరకు గురువారం జెసిబి సాయంతో



రోడ్డు ఫార్మేషన్ చేసుకున్నారు. జాతర నిర్వహణ కొరకు ఈసారి కొంతమంది దాతలు కూడా తమ సాయం అందిస్తున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు. ఈనెల 20 లోపు జాతర నిర్వహణకు సంబంధించి అన్ని పనులు పూర్తి చేసుకుంటామని, వచ్చే భక్తులకు అసౌకర్యాలు లేకుండా చూసుకుంటామని తెలిపారు. రోడ్డు పనులు ప్రారంభించిన కార్యక్రమంలో వాంకుడోతు భరత్‌నాయక్, అర్రెం వీరస్వామి, వాంకుడోతు చందులాల్, పూనెం వీరస్వామి, రాముడు తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

*గూడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాం గ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ అన్నారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు కూడా కాకముందే బిఆర్ఎస్ పార్టీ నాయకులు అర్థంలేని ఆరోపణలు చేస్తున్నారని, రాష్ట్రంలో అభివృద్ధి గురించి వారు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. పదేండ్ల పాలనలో రాష్ట్రంలో సాధించిన ప్రగతి ఏమిటో ప్రజల ముందు ఉంచాలన్నారు. బిఆర్ఎస్ మీద నమ్మకం లేకనే రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. అసెంబ్లీకే రాకుండా ప్రజా సమస్యలపై పోరాడుతానని కెసిఆర్ బహిరంగ సభల్లో చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రాజక్టుల పేరుతో ఆక్రమార్జనకు పాల్పడిన వారు నేడు ప్రజల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. కెసిఆర్ కుటుంబ పాలనతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. తెలంగాణాలో అద్భుతం సృష్టించామని గొప్పలు చెప్పుకున్న కెసిఆర్‌కు నేడు మేడిగడ్డ పరిస్థితి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు కనబడని ప్రజా సమస్యలు బిఆర్ఎస్ నాయకులకు అధికారం పోగానే కనిపిస్తున్నాయని, ఇప్పుడు ఎన్ని జిమి క్కులు చేసే ప్రయత్నం చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని సతీష్‌గౌడ్ అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీ పథకాల అమలు కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందు దూసుకువెళుతున్న తీరును చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు అర్థం లేని ఆరోపణలకు పాల్పడుతున్నారని, ఇప్పటికైనా తమ పద్దతి మార్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు.

# విధుల్లో చేరిన గంగారం ఎంపిడిఓ

*గంగారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



గంగారం ఎంపిడిఓగా బి అప్పారావు బుధవారం భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎం పిడిఓగా విధులు నిర్వహించిన అపర్ణ ఇటీవల జరిగిన బదిలీల్లో వేరే ప్రాంతానికి బదిలీ అయి వెళ్లగా నూతనంగా బదిలీపై వచ్చిన అప్పారావు బుధవారం తన కా ర్యాలయంలో విధుల్లో చేరి భాధ్య తలు చేపట్టారు. నూతన ఎంపిడిఓకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## వద్దిరాజును సన్మానించిన నాయకులు

*కేసముద్రం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ పార్టీ నుండి రెండోసారి రాజ్యసభకు నామినేట్ అయిన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను కేసముద్రం మండలానికి చెందిన ఆ పార్టీ నాయకులు పలువురు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు శాలువాతో ఆయనను సన్మానించారు. రవిచంద్రను కలిసిన వారిలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, వేం రాంచంద్రారెడ్డి, నారాయణపురం ఎంపిటిసి ధారావత్ రవి, కేసముద్రం మాజీ సర్పంచ్ కన్న యాకయ్య ఉన్నారు.

# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుక

*కేసముద్రం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను కేసముద్రం శివారు బ్రహ్మంగారి గుడితండాలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సేవాలాల్ చిత్రపటం వద్ద టెంకాయలు కొట్టి పూజలు చేసారు. భోగ్‌బండారో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గుగులోతు వీరునాయక్, మండల నాయకుడు తరాల వీరేష్‌యాదవ్, బాలభద్రు, పెద్ద వెంకన్న, గణేష్, సుమన్, రమేష్, మోహన్, కుమార్, సేవల్, రవి పాల్గొన్నారు.






## గూడూరులో సేవాలాల్ జయంతి

*గూడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను గురువారం గూడూరులో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గూడూరు బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సేవాలాల్ చిత్రపటం పెట్టి ప్రత్యేక పూజలు జరిపించారు. టెంకాయలు కొట్టి భోగ్‌బండారో నిర్వహించిన అనంతరం నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటి సభ్యులు మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ బంజార జాతి ఉన్నతి కోరుకుంటూ, ఉత్తమ మార్గదర్శనం కొరకు హితబోధ చేసిన మహానుభావుడని అన్నారు. ప్రతి గిరిజన ప్రాంతంలో సేవాలాల్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుంటునా న్నరన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి ప్రతినిధులు ధర్మానాయక్, భరత్‌నాయక్, బాలునాయక్, సురేష్‌నాయక్, వాల్యానంద కన్నె గురుస్వామి, గోపినాథ్, మాజీ ఎంపిపి రమేష్‌నాయక్, కొమ్మాలు, హెచ్‌ఎం రాముడు, హెచ్ శ్రీనివాస్, వీరన్న, మంగీలాల్, బిచ్చానాయక్, కరణ్‌సింగ్, సర్దార్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని కోబల్‌తండాలో నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకల్లో జెడ్పీటీసి సుచిత్ర పాల్గొని సందడి చేసారు.

## గూడూరు ఎంపిడిఓగా వీరస్వామి

*గూడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



గూడూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఇ వీరస్వామి బుధవారం భాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇంతకుముందు ఎంపిడిఓగా పని చేసిన రోజారాణి ఇటీవల జరిగిన బదిలిల్లో ఖమ్మం జిల్లాకు వెళ్లిపోయారు. ఈ క్రమంలో భువనగిరి జిల్లా నుండి బదిలీపై వచ్చిన వీరస్వామి బుధవారం కారా ్యలయానికి చేరుకొని భాధ్యతలు చేపట్టారు. ఈ సందర ్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యాలయ సిబ్బందితో పాటు ఇజిఎస్ సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు వేరువేరుగా ఎంపిడిఓను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## సిఐగా భాధ్యతలు చేపట్టిన రాజునాయక్

*గూడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



గూడూరు సిఐగా బదిలీపై వచ్చిన బానోతు రాజునాయక్ బుధవారం తన కారా ్యలంలో భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఫణిధర్ వేరే ప్రాంతానికి బదిలీపై వెళ్లిన క్రమంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న రాజునాయక్‌ను గూడూరుకు బది లీ చేసారు. ఈ క్రమంలో నూ తన సిఐగా రాజునాయక్ బుధవారం విధుల్లో చేరారు.

# ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా పరిరక్షించుకోవాలి

**మొదటి పేజీ తరువాయి :**

ప్రభుత్వ భూములు అన్యక్రాంతానికి గురి కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం కాటారం మండల కేంద్రం లోని కూరగాయాల మార్కెట్ సమీపంలోని క్రీడా ప్రాంగ ణాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. క్రీడా ప్రాంగణం అభివృద్ధికి 30లక్షల నిధులు మంజూరు అయినందున 10లక్షల వ్యయంతో చుట్టూ ఇనుప కంచెను ఏర్పాటు చేసి 20లక్షలతో మైదానంలో 50లేదా



60మంది కూర్చోని క్రీడలను వీక్షించేలా మెట్లు నిర్మాణం చేయాలని, అలాగే క్రీడా మైదానంలో ఆయా రకాల క్రీడలను ఆడేందుకు గాను పలు మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేసి సోలార్ లైట్లను సిసి కెమెరాలను ఏర్పాటు చేసి క్రీడా సామాగ్రిని భద్రపరిచేందుకు వీలుగా ఒక మినీ బిల్డింగ్‌ను నిర్మాణం చేయాలన్నారు. ముఖ్యంగా క్రీడల్లో యువత ఆసక్తి చూపేలా, వాలీబాల్, బాల్ బ్యాట్ మెంటన్, క్రికెట్ క్రీడలకు ప్రాముఖ్యత నిచ్చేలా క్రీడా ప్రాంగణాన్ని



నెలకొల్పాలని అంచనా వ్యయాన్ని రూపొందించి త్వరితగతిన పనులను మొదలు పెట్టాలని అధికారులను ఆదే శించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఖాళీ ప్రదేశాన్ని పూలు, పండ్ల చెట్లతో సుందరీకరణ చేయాల న్నారు. మండల కేంద్రంలోని 5ఎకరాల విస్తీర్ణంతో ఎర్రకుంట చెరువు శిఖం భూమిని చదును చేసి ఇరిగేషన్ శాఖ నుండి ఎన్ఓసి తీసుకొని పలు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం భూమిని వినియో గించు కోవాలన్నారు. కాటారం మండలం లోని మద్దులపల్లి గ్రామ శివారులో గల రెండున్నర ఎకరాల ఫారెస్ట్ భూమిని ప్రభుత్వ ఆధీనం లోకి తీసుకొని ఎంపిసి బిల్డింగ్ నిర్మాణానికి వినియోగించాలని కలెక్టర్ అన్నారు. అనంతరం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు గణితం, ఫిజిక్స్, బయోసైన్స్ పాఠాలను బోధించి వచ్చే నెలలో జరిగే 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అధికారులు సాయిలు, అశోక్, ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, మండల కో-ఆప్షన్ సభ్యుడు అజీజ్, తాసీల్దార్ ఆర్.నాగరాజు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# అటవీ జంతువులను వేటాడితే కఠిన చర్యలు తప్పవు..

## -కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి

## -15మంది వేటగాళ్ల బైండోవర్, రూ.లక్ష పూచికత్తు

కాటారం, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త)



అటవీ జంతువులను వేటాడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఇంతకముందు విద్యుత్ తీగలతో అటవీ జంతువుల వేటాడే వేటగాళ్ల వివరాలను మండలంలో సేకరించి గురువారం తహశీల్దార్ ఆర్.నాగరాజు ఎదుట బైండోవర్ పరిచి రూ.ఒక లక్ష పూచీకత్తుతతో ఉంటుందని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మూగ జీవాలను విద్యుత్ తీగల ఉచ్చులతో వేటాడే వాళ్లపై పోలీస్ యంత్రాంగం ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసిందని, ఇప్పటికే కొన్ని గ్రామాల్లో గల అటవీ జంతువుల వేటగాళ్ల వివరాలను సేకరించిందని తెలిపారు. అడవుల్లో విద్యుత్ తీగలు అమర్చడం మూలంగా పశువులు, మనుషులు వాటికి తగిలి తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఇప్పటికైనా అలాంటి నేరప్రవృత్తి గల వారు సన్మార్గంలో నడుచు కోవాలన్నారు. కార్యక్రమంలో వారితో పాటు కాటారం సిఐ ఈ.నాగార్జున రావు, కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్, సిబ్బంది పాల్గొన్నారు.

# మేడారం భక్తులకు అన్ని ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి :**

అన్నారు.అంతేకాకుండా ప్రముఖులు మేడారానికి వస్తారని, అటు ప్రభుత్వ శాఖల అధికారులు ఇటు ప్రభుత్వం తరుపున ప్రజాప్రతినిధులు గమనించి పనిచేయాలని అంటున్నారు. పంచాయతీరాజ్ శాఖ కమీషనర్ అనిత రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... మేడారాన్ని ప్లాస్టిక్ నిషేధంగా నిర్వహించడానికి అందరూ





సహకరించాలని అన్నారు. అంతేకాకుండా ప్లాస్టిక్ నిషేధ కార్యక్రమం ఒక వలనే సాగించాలని అన్నారు. భూగర్భజలాల నివారణకు ప్లాస్టిక్ ఒక భూతం వలనే ఆవిర్భవించిందని, దాని వాడకాన్ని మనమనంతా కలిసి కట్టుగా నిషేధించాలన్నారు. పాడి పంటలకు అవసరం అయ్యే భూగర్భజల్లాలను లేకుండా చేస్తున్నారని అన్నారు. వర్షం నీరంతో భూమిలో ఇంకిపోకుండా అడ్డుపడుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారులు, ఉద్యోగులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి నట్లు అయితే సాధ్యమవుతుందని అన్నారు. మంత్రి సీతక్క, అనిత రామచంద్రంను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ, తహసీల్దార్ తోట రవీందర్, జిల్లా ఎస్పీ అంబరేష్, డీపీలు, డీఎల్‌పీవోలు, వివిధ జిల్లాల జోనల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత జాతరగా నిర్వహించాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ప్లాస్టిక్ రహిత జాతరగా మేడారం జాతర నిర్వహించాలని పంచాయతీరాజ్ స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం మేడారంలోని హరిత హోటల్ సమావేశ మందిరంలో ములు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వాహణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పారిశుద్ధ్య నిర్వాహణ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అనసూయ సీతక్క పంచాయతీ రాజ్ కమీషనర్ అనిత రామచంద్రన్‌లు నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ వివిధ జిల్లాల నుంచి జాతరకు విధులకు వచ్చే ఉద్యోగులు తప్పనిసరిగా 19వ తేదిన సంబధిత జోనల్ అధికారులకు రిపోర్ట్ చేయా లన్నారు. జాతరలో పారిశుద్ధ్య పనులు చేయడం కోసం 10 సెక్టార్లు, 60 సబ్ సెక్టార్స్‌గా విభ జించడం జరిగిందని డిపివో, డిఎల్‌పివోల ఆధ్వర్యంలో



పారిశుద్ధ్య పనులు జరు గుతాయని ఫీల్డ్‌లో ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు రావాలని అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఎస్పీ శబరీష్, డీపీవోలు, డిఎల్ పివో, వివిధ జిల్లాల జోనల్ అధికారులు పాల్గొన్నారు.

# ధర్మానికి ప్రతిరూపం సంత్‌సేవాలాల్ మహరాజ్

**మొదటి పేజీ తరువాయి :**

సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ అంటే ధర్మానికి ప్రతిరూపమని,



గిరిజనులకు దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి అని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ కొనియాడారు. సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి సందర్భంగా గురువారం జిల్లా కలెక్టరేట్‌లో సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ గొప్ప సమాజ సేవకుడని వారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు నడువాలని కోరారు. 1739ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా రాంజీనాయక్ తండాలో సేవాలాల్ జన్మించారని సంచార జీవనం కొనసాగిస్తూ బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా సిద్ధాంతానికి పునాదులు వేశారన్నారు. మత మార్పిడిలను అరి కట్టడంతో పాటు జాతిని సన్మార్గంలో నడిపేందుకు కృతనిశ్చయంతో పనిచే శారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ లెనిన్‌వత్స వ్‌టోప్పో, రెవెన్యూ అధనపు కలెక్టర్ డేవిడ్, డిడి ఎర్రయ్య, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దు

నెక్కొండ, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త)

యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని నెక్కొండ ఎస్ఐ జానిపాషా అన్నారు. గురువారం పెద్దకొర్పోలు గ్రామంలో జాగృతి పోలీస్ కళాబృందం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పోలీస్ కళాబృందం బాల్యవివాహాలపై సాధారణ ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించింది. షీటీమ్ భరోసా, యువత గంజాయి, గుట్కా, డ్రగ్స్ వల్ల తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని డాయల్ 100, సీసీటీవీ కెమెరాలు, సైబర్ నేరాలు, 1930 సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ యొక్క ఉపయోగాలు, వృద్ధాప్య తల్లిదండ్రులను బాగా చూసుకోవడం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 150మంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నీతి అయోగ్ అస్పిరేషన్ బ్లాక్‌ఫెలోకు ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్,ఫిబ్రవరి15,(ప్రభాతవార్త)

జిల్లాలోని గంగారంలో నీతిఅయోగ్ సంస్థ యొక్క అస్పిరేషనల్ బ్లాక్‌ఫెలో ఉద్యోగానికి ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక సంవత్సర కాల పరిమితితో నెలకు రూ.55వేల చొప్పున పారితోషకంతో ఒప్పంద పద్ధతిపై తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పోస్టు గ్రాడ్యుయేషన్, డాటా ఎనాలసిస్, ప్రజెంటేషన్స్ స్కిల్స్, సోషల్ మీడియా వినియోగం, ప్రాజెక్ట్ మేనేజ్ మెంట్ స్కిల్స్, ఏదైనా రంగంలో పనిచేసిన అనుభవం, తెలుగు,హిందీ,ఇంగ్లీష్ భాషలతో పాటు స్థానిక భాషపై పట్టు ఉండాల న్నారు. ఈ నెల 21లోగా అర్హత, ఆసక్తి ఉన్నవారు ధరఖాస్తు చేసుకో వాలన్నారు.